


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక





Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 28 శుక్రవారం | మార్చి 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 191
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీకి యూజీసీ గుర్తింపు

- వర్సిటీ ప్రారంభమై మూడేళ్లు పూర్తి కావస్తున్నా.. యూజీసీ గుర్తింపు లేదు
- డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు ఓయు మార్కుల జాబితా
- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఇన్‌ఛార్జి వీసీ ప్రొ.సూర్య ధనుంజయ్
- యుజీసీ అధికారులకు సర్కార్ నుంచి లేఖ అందగానే ఆమోదముద్ర

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
హైదరాబాద్ నగరం కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తింపు ఇచ్చింది. ఈ గుర్తింపుతో ఈ విశ్వవిద్యాలయంలో డిగ్రీ చదువుకుంటున్న విద్యార్థినుల సర్టిఫికేట్లపై అధికారికంగా వర్సిటీ ముద్ర పడనుంది. యూనివర్సిటీ ప్రారంభమై మూడేళ్లు పూర్తి కావస్తున్నా.. యూజీసీ గుర్తింపు రాకపోవడంతో డిగ్రీ పూర్తి చేయనున్న విద్యార్థినులకు ఉస్మానియా విద్యాలయంలో చదివినట్లుగా మార్కుల జాబితా వచ్చేది. ఈ క్రమంలో ఈ అంశాన్ని ఇంఛార్జీ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో గత డిసెంబరులో జరిగిన శాసనసభ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి ఈ ఏడాది జనవరిలో ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. అనంతరం యూనివర్సిటీ అధికారులు యూజీసీ అధికారులకు లేఖ రాయగా వివరాలన్నింటినీ పరిశీలించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మార్చి 26న (బుధవారం) గుర్తింపు పత్రాన్ని ఈ-మెయిల్

## సకాలంలో పోలవరం పూర్తి

- పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్ర బాబు ముఖాముఖి
- అమరావతికి ప్రపంచ బ్యాంకు రుణంతో పాటుగా హడ్కో రుణాలతో నిర్మాణాలు
- పోలవరం ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు అప్పటి సీఎం జగన్ పట్టించుకోలేదు
- నిర్వాసితులకు పూర్తి సాయం అందజేసిన తర్వాతే ప్రాజెక్టుకు నీరు

2



అమరావతి-నవభూమిబ్యూరో
ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరుత అమరావతి - పోలవరంకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పోలవరం తొలి దశ పూర్తి చేసేందుకు కేంద్రం పూర్తిగా ఆర్థిక సాయం ప్రకటించింది. అమరావతికి ప్రపంచ బ్యాంకు రుణంతో పాటుగా హడ్కో రుణాలతో నిర్మాణాలు తిరిగి మొదలు పెడుతున్నారు. ఇక, పోలవరం సందర్శనకు వెళ్లిన సీఎం చంద్రబాబు ప్రాజెక్టు పరిశీలించారు. నిర్వాసితులకు సాయంపై భరోసా ఇచ్చారు. ప్రాజెక్టుతో పాటుగా పునరావాసంపైన కీలక హామీ ఇచ్చారు. పోలవరం సందర్శన ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ప్రాజెక్టుకి భూములు ఇచ్చిన రైతులకు తొలుత తక్కువ పరిహారం ఇచ్చారని పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం వరకు నిర్వాసితులను పట్టించుకోలేదని చెప్పుకొచ్చారు. 2014లో ఎన్నికల్లో గెలిచిన సమయంలో పోలవరం పూర్తి కోసం ఏడు మండలాలు ఏపీలో కలపాలని అప్పట్లో మోదీని డిమాండ్ చేశానని గుర్తు చేశారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 10 లక్షలు పరిహారం ఇస్తానని చెప్పి.. అధికారం లోకి వచ్చిన తరువాత పైసా కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. అండగా నిలుస్తారన్నారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును జగన్ విస్మరించారని

## డీలిమిటేషన్‌పై కేంద్రంతో పోరు

- కేంద్రానికి రేవంత్ అల్టిమేటం
- డీ లిమిటేషన్ విషయంలో కేంద్ర వైఖరి మారాలి
- జనాభాలెక్కలకు అనుగుణంగా స్థానాలను పెంచాలి
- కేంద్ర విధానాలు దక్షిణాది రాష్ట్రాలకు నష్టమే
- శాసన సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక తీర్మానం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణా రాష్ట్ర శాసనసభా సమావేశాలు కొనసాగుతున్నాయి. శాసన సభలో తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి కీలక తీర్మానం చేశారు. ఈ తీర్మానం ద్వారా తెలంగాణా ప్రభుత్వ స్టాండ్‌ను ప్రకటించి, డీలిమిటేషన్ విషయంలో కేంద్రంతో యుద్ధం ప్రకటించారు. డీ లిమిటేషన్ విషయంలో కేంద్ర వైఖరి మారాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నియోజక వర్గాల పునర్విభజన - డీలిమిటేషన్ విధి విధానాలలో మార్పులు చేయాలని సూచించారు. శాసన సభలో డీ లిమిటేషన్ పై తీర్మానం ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం మేరకు రాష్ట్రంలో శాసనసభ నియోజక వర్గాలను పెంచాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. జనాభాలెక్కలకు అనుగుణంగా స్థానాలను పెంచాలనీ కేంద్రాన్ని ఆయన కోరారు. డీలిమిటేషన్ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాలు దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లని విధంగా చేయాలని అభిప్రాయపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలకు డీ లిమిటేషన్ తో నష్టం కేంద్ర ప్రభుత్వంతో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన, నియోజక వర్గాల పెంపు పైన చర్చ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజన చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీని కారణంగా దక్షిణాది రాష్ట్రాలు చాలా నష్టపోతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇందిరాగాంధీ ఆమోదించలేదన్న సీఎం రేవంత్ గతంలో ఇందిరా గాంధీ కూడా డీలిమిటేషన్ కు అంగీకరించలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక తాజాగా మరోమారు నియోజకవర్గాలు పునర్విభజన అంశం తెర మీదికి రావడంతో దక్షిణాది రాష్ట్రాలలో గందరగోళ పరిస్థితులు

## చేనేత కార్మికులకు గుడ్ న్యూస్



- ఇక నుంచి చేనేత కార్మికుల నివాసాలకు నెలకు రూ 200 యూనిట్లు
- పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- కొత్త పథకం అమలు దిశగా ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ
- 10 వేల 534 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం

2

అమరావతి-నవభూమిబ్యూరో
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఇక నుంచి చేనేత కార్మికుల నివాసాలకు నెలకు రూ 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు కొత్త పథకం అమలు దిశగా ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీని కారణంగా రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న చేనేత వర్గాలకు మేలు జరగనుంది. ఈ పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసారు. ఏపీలో చేనేత వర్గాల కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్లు.. పవర్ లూమ్స్‌కు 50 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్రంలోని 93 వేల చేనేత కుటుంబాలకు వెసులుబాటు కలుగుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అదే విధంగా 10 వేల 534 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ పథకం అమలుకు ఏటా 125 కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. ఇంధన శాఖతో సంప్రదింపుల తర్వాత పథకం అమలు విధివిధానాలను ఖరారు చేయనుంది. టీంలో వాళ్లుంటే మేం మ్యాచ్ ఆడం ఇందుకు

## పాల ధర పెంచే యోచన

- సామాన్యుడికి తెలంగాణ సర్కార్ షాక్!
- త్వరలో పాలధరలు పెంచేందుకు కసరత్తు
- లీటర్‌కు ఏకంగా 4రూపాయలు పెంచే ఆలోచన
- కర్నాటక ప్రభుత్వం ఇప్పటికే పాలరేట్ల పెంపు
- తెలంగాణలోనూ పెంచే ఆలోచనల్లో సర్కార్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
సామాన్య ప్రజలకు బిగ్ షాక్. నిత్యావసర ధరలు నిత్యం పెరుగుతూ పేదవాడి నడ్డి విరుస్తున్నాయి. తాజాగా పాల ధరలు భారీగా పెరగనున్నాయి. పెరిగిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. తాజాగా నందిని పాల ధరలను పెంచుతూ కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి లీటర్ పై ఏకంగా రూ.4 రూపాయలు పెరగనున్నట్లు సమాచారం. ఏకంగా లీటర్ కు రూ.4 చొప్పున పెంచేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసు కున్నట్లు ఆ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి కె. వెంకటేశ్ వెల్లడించారు. రాష్ట్రంలోని పాడి పరిశ్రమను ప్రోత్సహించడంతో పాటు పాల ఉత్పత్తి, ప్రాసెసింగ్ వ్యయం పరిగణలోకి తీసుకుని రాష్ట్రంలో పాల ధరలను పెంచినట్లు చెప్పుకొచ్చారు. లీటరుకు 4 రూపాయలు చొప్పున పెంచామని తెలిపారు. పెరిగిన పాల ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని వివరించారు. ఇక తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కర్ణాటకలో నందిని పాలు ప్రాథమిక రకం ధర లీటరుకు రూ.42 నుండి రూ.46కు.. పెరుగు ధరను లీటరుకు రూ.50 నుంచి రూ.54కు పెరగనుంది. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ పాల ఉత్పత్తులను నందిని అనే బ్రాండ్‌తో విక్రయిస్తుంది. మరోవైపు కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సామాన్య ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉగాది తర్వాత ఈ రాశులు మట్టి పట్టుకున్నా బంగారమే ఇక తెలంగాణలోనూ

## జగన్ సొంత ఇలాకాలో కూటమికి షాక్!



- ఉమ్మడి కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని నిలుపుకున్న వైఎస్ఆర్సీపీ
- వైసీపీని దెబ్బ తీసేందుకు కూటమి నేతలు శతవిధాలా ప్రయత్నం
- జడ్పీ ఛైర్మన్‌గా వైసీపీ జెడ్పీటీసీ రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక
- మొత్తం 50 మంది జడ్పీటీసీల్లో వైసీపీకి 38 మంది జడ్పీటీసీల మద్దతు

2

కడప-నవభూమిబ్యూరో
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో పాగా వేయాలనుకున్న ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ఉమ్మడి కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని వైఎస్ఆర్సీపీ నిలబెట్టుకోగలిగింది. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఆ పార్టీకి చెందిన జెడ్పీటీసీ రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలోని బ్రహ్మంగారి మఠానికి ఆయన ప్రాతనిథ్యాన్ని వహిస్తోన్నారు. షెడ్యూల్ ప్రకారం.. జెడ్పీ ఛైర్మన్ ఎంపిక నేడు జరగాల్సి ఉంది. ఈ ఉదయం 11 గంటలకు ఛైర్మన్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంది. గడువు సమయానికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. జిల్లాపరిషత్‌లో మొత్తం 50 మంది జడ్పీటీసీల్లో వైసీపీకి 38 మంది జడ్పీటీసీల మద్దతు ఉంది. దీంతో, జిల్లా పరిషత్ వైసీపీ కైవసం అయ్యే అవకాశం ఉంది. జడ్పీ ఛైర్మన్ రేసులో తాము లేమని టీడీపీ ఇప్పటికే ప్రకటించింది. రామగోవిందరెడ్డి దాఖలు చేశారు. మరో నామినేషన్ అందకపోవడంతో రిటర్నింగ్ అధికారి ఈ ఎన్నికను ఏకగ్రీవమైనట్లు వెల్లడించారు. ఒకే ఒక్క

## 14 కొత్త ఎక్సైజ్ స్టేషన్లకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

2




- ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో
- మొత్తం 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ప్రారంభం
- వీటిలో 13 హైదరాబాదులో ఏర్పాటు చేస్తుండగా, వరంగల్ అర్బన్‌లో ఒక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్

హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 100 కొత్త పోలీస్ స్టేషన్లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్న వేళ, కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ప్రతిపాదనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనితో అందుకు ముహూర్తం కూడా ఖరారైంది. కొత్త ఎక్సైజ్ స్టేషన్ లకు ముహూర్తం ఖరారు ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. వీటిలో 13 హైదరాబాదులో ఏర్పాటు చేస్తుండగా, వరంగల్ అర్బన్ లో ఒక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏప్రిల్ 1వ తేదీ నుండి కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో విధులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తర్వులు జారీ ఎక్సైజ్ శాఖ అడిషనల్ కమిషనర్ అజయ్ రావు సంబంధిత డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులను కూడా జారీ చేశారు. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లను నిర్వహించడం కోసం అద్దె భవనాలను గుర్తించాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు బంజారా హిల్స్, గండిపేట, చిక్కడపల్లి, కొండాపూర్ పెద్ద అంబర్ పేట, కూకట్‌పల్లి, అమీన్ పూర్, హసన్పర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అద్దె భవనాల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయింది. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల కోసం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు ఇక మీర్ పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, ఆల్వాల్, మారేడ్ పల్లి, ప్రాంతాలలో అద్దె భవనాలు అందుబాటులో లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక గదులలోనే వీటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి

## బైరెడ్డికి జగన్ కీలక బాధ్యతలు



- జిల్లాల పర్యటనలకు సిద్దం అవుతున్న జగన్..
- పార్టీలో కీలక నియామకాలపైన నిర్ణయాలు
- వైసీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బైరెడ్డి సిద్దార్ధ రెడ్డి
- యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉన్న బైరెడ్డి నియామకం


కడప-నవభూమిబ్యూరో
ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం రాజకీయం గా వైసీపీ పైన గురి పెట్టింది. వైసీపీ హయాంలో అక్రమాలు జరిగాయంటూ వరుస విచారణలు చేస్తోంది. ఢిల్లీ కేంద్రంగా ఢిల్లీ లిక్కర్ స్కాంపైన కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇదే సమయంలో ఇటు జగన్ క్యాంప్ అలర్ట్ అయింది. 10 నెలల కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని భావిస్తోంది. దీంతో, జిల్లాల పర్యటనలకు సిద్దం అవుతున్న జగన్.. పార్టీలో కీలక నియామకాల పైన నిర్ణయాలు ప్రకటించారు. జగన్ కొత్త నిర్ణయాలు మాజీ సీఎం జగన్ పార్టీలో కీలక నియామకాలు చేపట్టారు. వైసీపీలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికు తాజాగా బాధ్యతలు ఫిక్స్ చేసారు. యువతలో ఫాలోయింగ్ ఉన్న బైరెడ్డి సిద్దార్ధ రెడ్డికి వైసీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లాకు చెందిన బైరెడ్డి వైసీపీ హయాంలో ఉన్న సమయంలోనూ యాక్టివ్‌గా వ్యవహరించారు. అప్పట్లో శాప్ ఛైర్మన్ గా పని చేసారు. కాగా, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత వైసీపీ హయాం లో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా లో అవినీతి చోటు చేసుకుందని .. విచారణ చేస్తామని చెప్పుకొచ్చారు. దీని పైన సిద్దార్ధ రెడ్డి ఘాటుగా స్పందించారు. బైరెడ్డికి బాధ్యతలు ఇక, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో జిల్లాల్లో పర్యటిస్తూ.. కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. జగన్ నాయకత్వం గురించి వివరిస్తున్నారు. యువతలో బైరెడ్డికి ఉన్న పట్టు చూసిన తరువాత పార్టీ యువజన విభాగం పగ్గాలు అప్పగించాలని జగన్ డిసైడ్ అయ్యారు. 2024 ఎన్నికల వేళ కూటమి అధికారంలోకి రావటానికి నాడు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల పైన పెద్ద ఎత్తున హామీలు ఇచ్చారు. దీంతో.. కూటమి ఈ హామీల అమలు విషయంలో నిర్ణయాలకు అనుగుణంగా స్పందించే బాధ్యతను బైరెడ్డికి జగన్ అప్పగించారు. అదే విధంగా మంచి వాగ్దాటి ఉండటంతో అన్ని జిల్లాల్లో పార్టీ యువజన కేడర్ తో మమేకం అవుతూ.. పార్టీ బలోపేతం దిశగా పని చేయాలని జగన్ ఇప్పటికే నిర్దేశించారు. కీలక నియామకాలు అదే సమయంలో జగన్ మరిన్ని కీలక నియామకాలు చేసారు. రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షుడిగా కాకుమాను రాజశేఖర్ ను నియమించారు. ఇక, పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గా శెట్టిపల్లి రఘు రామిరెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా రెడ్డి శాంతి, తానేటి వనిత, కైలే అనిల్, వై.విశ్వేశ్వరరెడ్డి నియమితులయ్యారు. వచ్చే నెల నుంచి జగన్ జిల్లాల పర్యటనలకు సిద్ధం అవుతున్నారు. దీనికి ముందుగానే అన్ని జిల్లాల్లో పార్టీ కమిటీల నియామకం పూర్తి చేయాలని డిసైడ్ అయ్యారు. రాష్ట్ర స్థాయిలోనూ కొన్ని పదవుల్లో మార్పులు చేయనున్నారు. క్షేత్ర స్థాయిలో యాక్టివ్ గా పని చేస్తున్న నేతలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్
శుక్రవారం
28 । మార్చి । 2025

## రూ.30వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విద్యుత్ ఏవో



**హైదరాబాద్-నవభూమి:**విద్యుత్ లైన్ మార్పిడి కోసం బాధితుడి నుంచి లంచం తీసుకున్న విద్యుత్ శాఖ ఏవో ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని జీడిమెట్ల డివిజన్‌లో ఏవోగా పనిచేస్తున్న ఎస్.సురేందర్ రెడ్డి గురువారం మధ్యాహ్నం తన కార్యాలయంలో బాధితుడి నుంచి రూ. 30వేలు తీసుకుంటుండగా పట్టుబడ్డారు.
తన ఇంటిపై నుంచి వెళ్తున్న 11 కేవీ లైన్ కేబుళ్లను తొలగించాలని బాధితుడు ఏవోని సంప్రదించగా అందుకు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ( %ాజదీ%) అధికారులను ఆశ్రయించాడు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి ఏవోని పట్టుకుని కేసు నమోదు చేశారు. అనంతరం అతడిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని ఏసీబీ ఉన్నతాధికారులు ప్రజలకు సూచించారు.



## తెలంగాణలో దంచికొడుతున్న ఎండలు.. మూడు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో ఎండలు మండు తున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండు మూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## బట్టతల అనేది ఇంత పెద్ద సమస్యా.. పాపం యువ డాక్టర్..!



**హైదరాబాద్-నవభూమి:**బట్టతల ఉండటం, పెళ్లి కావడం లేదనే బాధతో హైదరాబాద్‌లో ఒక యువ డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. పురోహిత్ కిషోర్ అనే యువ డాక్టర్ రైలు కింద పడి ప్రాణాలు తీసుకున్నాడు. బట్టతల ఉండటం వల్ల పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో మనస్తాపం చెంది సూసైడ్ చేసుకున్నాడు. దీంతో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.

## హైదరాబాద్‌లో ఆ ప్లాట్ల వేలం రద్దు.. నోటీసులు జారీకి సిద్ధమైన సర్కార్..!



**హైదరాబాద్-నవభూమి:**హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు వేలం వేసిన ప్లాట్ల వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ప్లాట్లు వేలంలో సొంతం చేసుకున్న కొందరు డబ్బులు కట్టకపోవడంతో వేలం రద్దు చేయాలని హౌసింగ్ బోర్డు తాజాగా డిసైడ్ అయింది. గతేడాది డిసెంబరులో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో మిగిలిన ప్లాట్లను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 72 ప్లాట్లను వేలం వేయాలని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల 44 ప్లాట్లకు మాత్రమే వేలం వేశారు. వాటిలో కేవలం 19 ప్లాట్లు మాత్రమే అమ్ముడుపోయాయి.
పశ్చిమ జోన్‌లో మ్మొత్తం 12 ప్లాట్లు అమ్ముడుపోగా.. వాటిలో 9 ప్లాట్ల వేలం రద్దు చేయాలని అధికారులు తాజాగా నిర్ణయించారు. రూల్స్ ప్రకారం.. వేలంలో ప్లాటు దక్కించుకున్న వారు అయిదు రోజుల్లో 25 శాతం డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన డబ్బు రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాలి. కానీ ముగ్గురు మాత్రమే పూర్తి డబ్బును చెల్లించారు. మిగిలిన వారు కొంత డబ్బు కట్టి వేలంలో పాల్గొన్నారు. ప్రస్తుతం వేలంపై తెలంగాణ హైకోర్టులో కేసు నడుస్తోంది. కోర్టు తీర్పు వచ్చాక రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులు అనుకుంటున్నారు. వేలం జరిగి రెండు నెలలు అయినా.. 9 మంది 25 శాతం కూడా డబ్బు కట్టలేదు. అందుకే ఆ ప్లాట్ల వేలం రద్దు చేయాలని తాజాగా నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన వారికి నోటీసులు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ మొదలుపెట్టినట్లు తెలిపారు.ప్లాట్ల వేలంపై వివాదం.. అయితే, హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలంపై వివాదాలు నెలకొన్నాయి. గతేడాది వేలంపాట జరగ్గా.. ఫేజ్-15 నివాసితులు వ్యతిరేకించారు. వారు ప్లాట్ల వేలాన్ని నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వేలం వేసిన భూమిలో కొంత భాగాన్ని రోడ్డు విస్తరణ కోసం కేటాయించారని.. నిబంధనలను ఉల్లంఘించి ప్లాట్లను విక్రయిస్తున్నారని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. మొదట 80 నుండి 100 అడుగులకు రహదారిని విస్తరించాలని అనుకున్నా ప్రతిపాదిత రహదారిలోని 10 అడుగులను అమ్మకానికి పెట్టారని పేర్కొన్నారు. దీనిపై ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తోంది. ఈ కేసు పూర్తయిన తర్వాత ప్లాట్లు దక్కించుకున్నవారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

## నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారం.. హైకోర్టులో విద్యార్థిని పిటిషన్

**నల్గొండ-నవభూమి:**నకిరేకల్‌టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారం హైకోర్టు కు చేరింది. విద్యార్థి ని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్ ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది.పూర్తి వివరాలు..పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత,శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి.

## వైన్స్‌లో చోరీ.. దొరక్కుండా స్మార్ట్ ఆలోచన, ఇంతా చేసి ఎత్తుకెళ్లింది చూస్తే దిమ్మదిరగాల్సిందే..!



**హైదరాబాద్-నవభూమి:**దొంగలు రోజు రోజుకు తెలివి మీరిపోతున్నారు. చోరీలు చాలా జాగ్రత్తగా, తెలివిగా చేస్తున్నారు. దొంతతనాలు చేసేందుకు పక్కాగా ప్లాన్లు వేసుకోవటం చూస్తుంటే ఓరి మీద తెలివి పాడుగానూ అనిపిస్తుంటుంది. చేసేది తప్పుడు పని కాబట్టి బయటికి అనరు కానీ.. కొన్ని చోరీలు చేసే విధానం, అమలు చేసే ప్లాన్లు, దొరకకుండా ఉండేందుకు తీసుకునే జాగ్రత్తలు చూస్తుంటే.. చాలా మందికి 'అబ్బ ఏం తెలివిరా నాయనా' అనిపిస్తుంటుంది. మరీ అలా అనిపించేది కాకపోయినా.. ఈ దొంగలు కూడా సావు తెలివితేటలే వాడారు ఈ చోరీలో కూడా. మరి వాళ్ల తెలివి తేటలు ఏంటో తెలియాలంటే కరీంనగర్ జిల్లాలో జరిగి వైన్ షాప్ దొంగతనం గురించి తెలుసుకోవాల్సిందే.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ వద్ద దుర్గా వైన్స్‌లో దొంగతనం జరిగింది. ఎప్పటిలాగే ఉదయం సమయంలో దుకాణం తెరవగానే.. పైకప్పుగా వేసిన రేకులకు కత్తిరించి ఉండటం చూసి.. యజమాని షాక్ అయ్యాడు. చుట్టూ చూశాడు. దొంగతనం జరిగిందని గమనించాడు. దీంతో.. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి.. అసలు విషయం చెప్పాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు.. వైన్స్‌కు చేరుకున్నారు. చోరీ జరిగిన విధానాన్ని.. ఎంత సరుకు పోయిందన్న విషయాలు పరిశీలించారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా.. దొంగలు ఎలా చోరీ చేశారు.. ఏమేం ఎత్తుకుపోయారు.. అసలు వాళ్లు ఎవరూ.. అన్న విషయాలు తెలుసుకునేందుకు విచారణ మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే.. వైన్స్‌లో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలు పరిశీలించే ప్రయత్నం చేశారు. కానీ.. దొరకకుండా ఉండేందుకు ఆ దొంగలు చేసిన పనికి పోలీసులు కూడా అవాక్కయ్యారు. ఎలాగూ.. ఈ మధ్య ఏ నేరం జరిగినా.. నిఘా నేత్రాలు నిమిషాల్లోనే నిందితులను పట్టిస్తున్నాయి. ఈ విషయాన్ని ముందుగానే గుర్తించిన దొంగలు.. మొదట ఆ నిఘా నేత్రాల మీదే ఫోకస్ చేశారు.వైన్స్ షాపులో ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ధ్వంసం చేస్తే.. వాళ్ల చోరీ దృశ్యాలు మాత్రమే రికార్డవవు.. కానీ ధ్వంసానికి ముందు వరకు రికార్డ్ చేస్తాయి కదా. ఈ లాజిక్‌ను కూడా పసిగట్టిన చోరులు.. కావాల్సిన మందుబాటిళ్లు, కౌంటర్‌లోని డబ్బుతో పాటు సీసీ కెమెరా ఫుటేజీ బాక్సులను కూడా ఎత్తుకెళ్లారు. అంతేకాదు.. పోతూ పోతూ ఇన్వర్టర్‌ను కూడా పూర్తిగా ధ్వంసం చేశారు. అయితే.. ఇంతా చేసిన దొంగలు ఎత్తుకెళ్లింది మాత్రం కేవలం రెండు బీర్ బాటిళ్లే కావడం అందరినీ ఆశ్చర్యపోయేలా చేసింది.ఇంతకూ ఎంత సరుకు ఎత్తుకెళ్లారని పోలీసులు ఆరా తీస్తే.. లోపల ఉన్న స్టాక్ మొత్తాన్ని పరిశీలించిన యజమాని షాక్ అయ్యాడు. గత రాత్రి షాప్ మూసేసేముందు రాసుకున్న లెక్కల ప్రకారం.. రెండే రెండు బీర్ బాటిళ్లు తక్కువ వస్తున్నట్టు గమనించి.. ఒకటికి రెండు సార్లు పరిశీలించి.. అదే విషయాన్ని పోలీసులకు తెలిపాడు. అయితే.. ఆ దొంగలు ఫోకస్ చేసింది మందుబాటిళ్లపై కాకుండా నగదు మీద కావటంతో.. కౌంటర్‌లో పెద్దగా డబ్బు లేకపోవటంతో.. ఫ్రస్ట్రేషన్‌లో ఇలా చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

## విద్యార్థులకు శుభవార్త..



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ప్రభుత్వం రంజాన్ పండుగ వేళ శుభవార్తను ప్రకటించింది. ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ నేపథ్యంగా వరుసగా రెండు రోజులు సెలవులు ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వ పని దినాల ప్రకారం మార్చి 31వ తేదీన ఈదుల్ ఫితర్ (రంజాన్) పండుగను జరుపుకోనున్నారు. ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలలు, ఆఫీస్‌లకు సెలవు ఉండనుండగా.. తర్వాత రోజు అంటే ఏప్రిల్ 1వ తేదీన కూడా సెలవు ప్రకటించింది.గత ప్రభుత్వం అధికారంలోకి ఉన్న సమయంలో.. బోనాల పండుగ తర్వాతి రోజు, క్రిస్మస్ పండుగ తర్వాతి రోజు, రంజాన్ పండుగ తర్వాతి రోజు సెలవులు ప్రకటించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం కూడా దానినే కొనసాగిస్తూ ముందుకు వెళ్తోంది. ఏపీలో మాత్రం మార్చి 31వ తేదీన ఒక్కరోజే సెలవు ఉండనుంది. ఇక రేపు (మార్చి 28) జమాతుల్-విదా సందర్భంగా ఆప్షనల్ హాలిడేను ప్రభుత్వం ప్రకటించింది. అయితే రేపు మైనార్టీ విద్యాసంస్థలకు సెలవు ఉండనుంది. మిగతా కాలేజీలు, స్కూళ్లు యథావిధిగా పని చేయనున్నాయి. రేపు ముస్లిం మైనారిటీ ఇంజనీరింగ్ కాలేజీలు, ఇంటర్మీడియట్ కళాశాలలకు సెలవు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులు కూడా రేపు ప్రత్యేకంగా సెలవు తీసుకునే అవకాశం ఉంది. హైదరాబాద్‌లోని పాతబస్తీ ప్రాంతంతో పాటు ముస్లింలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ సెలవు ప్రభావం ఉంటుంది.

**శనివారం మినహా..**

వరుస పండగల నేపథ్యంలో వరుస సెలవులు రావడంతో.. విద్యాసంస్థలు ఏప్రిల్ 2న బుధవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. రేపటి నుంచి ఒక్క శనివారం(మార్చి 29) మినహా బుధవారం మైనార్టీ విద్యా సంస్థలకు వరుస సెలవులు వచ్చాయి. మిగతా వారికి మార్చి 30 ఉగాదితోపాటు.. ఆదివారం కావడం, తర్వాతి రోజు రంజాన్, ఆ తర్వాతి రోజు ఏప్రిల్ 1న కూడా ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో.. వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి. ఈ వీకెండ్ ఎంజాయ్ చేయడానికి విద్యార్థులకే కాదు.. ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే వారికి కూడా అవకాశం ఏర్పడింది.పవిత్ర పర్వ దినం.. ముస్లిం సోదరులు చాంద్రమాన కేలండర్‌ను అనుసరిస్తారు. ఈ కేలండర్ ప్రకారం తొమ్మిదవ నెల 'రంజాన్' పర్వదినంగా జరుపుకుంటారు. దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైన నెలగా భావిస్తారు. దీనికి ముఖ్య కారణంగా 'దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో ఆవిర్భవించడమే అని చెబుతుంటారు. దాతృత్వం, క్రమశిక్షణ, ధార్మిక చింతనల కలయికే 'రంజాన్ మాసం'గా ముస్లిం పెద్దలు చెబుతుంటారు.

## జగన్ సొంత ఇలాకాలో కూటమికి షాక్!

**(1వపేజీ తరువాయి)**నామినేషన్ వేసిన రామగోవిందరెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఇదివరకు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి పని చేసిన విషయం తెలిసిందే. ఆయన శాసన సభకు ఎన్నిక కావడం వల్ల తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఫలితంగా దీనికి ఎన్నిక నిర్వహించారు. ఇదివరకే- బ్రహ్మంగారిమఠానికి చెందిన మండలం జెడ్పీటీసీ రామగోవిందరెడ్డిని వైసీపీ తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ఎన్నిక నేపథ్యంలో క్యాంపు రాజకీయాలు సైతం నడిచాయి. తన జడ్పీటీసీలను హైదరాబాద్‌కు తరలించింది వైఎస్ఆర్సీపీ. ఎన్నిక నేపథ్యంలో వాళ్లంతా కడపకు చేరుకున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 50 మంది జెడ్పీటీసీ సభ్యులు ఉండగా.. మెజారిటీ అంటే 49 మంది వైఎస్ఆర్సీపీకి చెందిన వాళ్లే. గోపవరానికి చెందన జెడ్పీటీసీ మాత్రమే టీడీపీ నాయకుడు. ఈ పరిణామాల మధ్య మరో నామినేషన్ పత్రం దాఖలు కాకపోవడంతో రామగోవిందరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

## అసెంబ్లీలో వాడి వేడిగా చర్చ

**హైదరాబాద్, మార్చి 27-నవభూమి:** తెలంగాణ అసెంబ్లీలో వాడి వేడిగా చర్చ జరుగుతోంది. మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటు నుంచి సీఎం రేవంత్ రెడ్డి.. అటు నుంచి కేటీఆర్ ఒకరొకరు కౌంటర్లు ఇస్తూ సభను మరింత రక్తి కట్టించారు. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.
కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రుళ్లు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ



కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారి రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి.. అసలు పూర్తే చేయలేదు. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకుని రైతుబంధు కూడా వేయలేదు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.16,900 కోట్లతో రుణమాఫీ చేశారు. మేం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే.. రూ.20,615 కోట్ల రుణమాఫీ చేశాం. బీఆర్ఎస్ ఎగవేసిన రైతుబంధు రూ.7,625కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని పేద రైతులను బెదిరించారు. కానీ వారి ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి పండించి అమ్ముకున్నారు. మేం వరి వేసిన వారికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చాం.

**కాంగ్రెస్ అంటేనే కరెంట్..**

అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం.

**భారీగా అప్పులు..**

తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు. కార్పోరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్టుకు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగింది.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీకి యూజీసీ గుర్తింపు

**(1వపేజీ తరువాయి)**ద్వారా పంపించింది. టీంలో వాళ్లుంటే మేం మ్యాచ్ ఆడం మహిళా విశ్వవిద్యాలయానికి యూజీసీ గుర్తింపు లభించడంతో పరిశోధక విద్యార్థులకు పీహెచ్‌డీ చేసే అవకాశం లభించినట్లయింది. త్వరలో పీహెచ్‌డీ ప్రవేశాలకు యూనివర్సిటీ అధికారులు నోటిఫికేషన్ జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు, దూరవిద్యా విధానం, విద్యార్థులకు ఆన్‌లైన్ కోర్సులు ప్రవేశపెట్టాలంటే మాత్రం యూజీసీ అనుమతులు తప్పనిసరి. దీంతో న్యాక్ గుర్తింపు సాధ్యమైనంత వేగంగా పొందాలంటూ యూనివర్సిటీ గ్రాంట్స్?కమిషన్ అధికారులు షరతులు పెట్టారు. తాజాగా, గుర్తింపు లభించడంతో విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళన తొలగిపోయింది. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## డీలిమిటేషన్‌పై కేంద్రంతో పోరు

**(1వపేజీ తరువాయి)**నెలకొన్నాయని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా అందరితో కలిసి కేంద్రానికి ఎదురుగా నిలబడి పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. %ూశ్రీంశీ =ముం% శాసనసభలో ఆ బిల్లుపై రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఒకేమాట దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంపై రేవంత్ ఆందోళన దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయని, ఫలితంగా రాష్ట్రాలకు నష్టం జరిగితే ఊరుకోబోమన్నారు. ప్రభుత్వ విధానాన్ని సమగ్రంగా అమలు చేసినందుకు తమకే బెనిఫిట్ జరిగేలా చూడాలన్నారు. ఒకవేళ ఇదే జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం చట్టసభలలో 24 శాతం నుంచి 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డీ లిమిటేషన్ విషయంలో రేవంత్ డిమాండ్ ఇదే డీలిమిటేషన్‌పై రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకోకపోవడాన్ని శాసన సభ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలను మాత్రమే కొనసాగించాలని ఆయన తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలని డిమాండ్ చేశారు.

## పాల ధర పెంచే యోచన

**(1వపేజీ తరువాయి)**పాల ధరలను పెంచాలన్న యోచనలో తెలంగాణ సర్కార్ ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే రైతన్నలకు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్న రేవంత్ సర్కార్ త్వరలో పాల ధరలనూ పెంచి పాడి రైతులకు మేలు చేయాలన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. విజయ డెయిరీ పాలను లీటరుకు రూ. 3 రూపాయల వరకు పెంచాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు మాత్రం రాలేదు.

## 14 కొత్త ఎక్సైజ్ స్టేషన్లకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

**(1వపేజీ తరువాయి)**లభించడంతో ఇవి కార్యకలాపాలు కొనసాగించటానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. శాసనసభలో డీలిమిటేషన్ తీర్మానం.. కేంద్రానికి రేవంత్ అల్టిమేటం! 2020లోనే ఈ 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు కాగా 2020లోనే ఈ 14ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కు ప్రతిపాదనలు చేయగా ,ప్రస్తుతం విభజన, ప్రాంతాల నిర్ణయం, బదిలీ ప్రక్రియ పూర్తయింది. ఈ క్రమంలో ప్రస్తుతం తెలంగాణా లో కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తుండటం త్వరలోనే అవి కార్యాకలాపాలు మొదలుపెట్టనుండటం గమనార్హం.

## పోలవరం పూర్తి

**(1వపేజీ తరువాయి)**విమర్శించారు. 2019 ఎన్నికల్లోనూ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరం ఇప్పటికే పూర్తయ్యేదని చెప్పుకొచ్చారు. జగన్ కారణంగా ప్రాజెక్టు ఆలస్యం కావటంతో పాటుగా భారీగా నిర్మాణ ఖర్చు పెరిగిందని వివరించారు. తాను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పని చేశానని, ఐదేళ్లలో 33 సార్లు పోలవరాన్ని సందర్శిం చానని చెప్పుకొచ్చారు. పరిహారం వీలైనంత త్వరగా చెల్లించే ప్రయత్నం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారని, పేర్ల తొలగింపుపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. 2027 నాటికి పూర్తి 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. పునరావాసాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తామన్నారు. పోలవరంలో నీళ్లు వదిలే ముందే పునరావాసం పూర్తి చేస్తామన్నారు. మన ఎన్డీయే ప్రభుత్వం వచ్చిందని, సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేసుకుందామని అన్నారు. 829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లోకి వేసిన కూటమి ప్రభుత్వానిదేనని చంద్రబాబు స్పష్టంచేశారు. ఇళ్ల నిర్మాణంలోనూ 75 వేలు గిరిజనులకు అదనంగా ఇస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వమని, బాధితులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని చంద్రబాబు వెల్లడించారు.

## చేనేత కార్మికులకు గుడ్ న్యూస్

**(1వపేజీ తరువాయి)**సంబంధించి చర్యలు తీసుకోవాలని చేనేత, టెక్స్‌టైల్స్ శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హామీ ఇచ్చింది. జీఎస్టీ రద్దు కోసం చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. తాజాగా విద్యుత్ రాయితీ విషయంలో ప్రభుత్వం అనుమతించిన విద్యుత్ కంటే ఎక్కువ వినియోగించినా, లబ్ధిదారులు రాయితీ మొత్తాన్ని కోల్పోకుండా ప్రత్యేక నిబంధన తీసుకొచ్చింది. దీని ప్రకారం చేనేత కుటుంబాలు 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించినట్లయితే, 200 యూనిట్ల వరకు బిల్లును ప్రభుత్వమే భరిస్తుంది. అదనంగా వినియోగించిన యూనిట్లకు మాత్రమే డిస్కంల టారిఫ్ మేరకు ఛార్జీలను చెల్లించేలా నిర్ణయం తీసుకుంది. ఇదే విధంగా పవర్ లూమ్స్ విషయం లోనూ నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేసింది.

## వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డికి హైకోర్టులో బిగ్ రిలీఫ్

**విజయవాడ-నవభూమి:** వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు భార్గవ రెడ్డిలకు ఏపీ హై కోర్టులో బిగ్ రిలీఫ్ లభించింది. సినీ నటుడు పోసాని కృష్ణమురళి ఇచ్చిన వాంగ్మూలం నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేస్తారనే భయంతో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కొడుకు భార్గవ్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో వారికి హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

3 హైదరాబాద్ శుక్రవారం 28 । మార్చి । 2025




## యూట్యూబర్స్, రీల్స్ చేసే వారికి షాకింగ్ న్యూస్..



ప్రపంచంలో ఎక్కడా దొరకని సోషల్ మీడియా సరుకు మన భారతదేశంలోనే దొరుకుతుంది. పూసలు అమ్ముకునే వారిని, బిచ్చగత్తెను కూడా సెలెబ్రిటీని చేసే సత్తా మన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఉంది. ఓ సెల్‌ఫోన్ చేతిలో పట్టుకుని.. ఎక్కడ పడితే అక్కడ.. ఎవర్ని పడితే వారిని వీడియోలు తీసేస్తూ ఇన్‌ఫ్లుయెన్సర్లు రచ్చ చేస్తూ ఉన్నారు. వ్యూస్, లైకుల కోసం ఆఖరికి గుళ్లను కూడా వదలటం లేదు. వీడియోలు తీసే నెపంతో పవిత్ర స్థలాల్లో కూడా పిచ్చి పిచ్చి పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలు కేధార్‌నాథ్-బద్రీనాథ్ సంచలన నిర్ణయం తీసుకున్నాయి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు గుడి ప్రాంగణంలోకి అనుమతి నిషేధించాయి. మరికొన్ని రోజుల్లో చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. ఏప్రిల్ 3 అక్షయ తృతీయ సందర్భంగా గంగోత్రి, యమునోత్రి గుడి తలుపులు తెరుకుంటాయి. అప్పటినుంచి చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. మే 2వ తేదీన కేధార్‌నాథ్ గుడి తలుపులు తెరుచుకుంటాయి. అనంతరం మే 4వ తేదీన బద్రీనాథ్ గుడి తలుపులు తెరుచుకుంటాయి. ఈ నేపథ్యంలోనే పూర్తి స్థాయి చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. యాత్రకు వచ్చే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల విషయంలో కేధార్‌నాథ్-బద్రీనాథ్ పండ సమాజ్ కఠినంగా వ్యవహరించాలని భావిస్తోంది. గుడి ప్రాంగణంలోకి వారికి అనుమతి నిషేధించింది. ఎవరైనా గుడి ప్రాంగణంలో వీడియోలు తీస్తూ కనిపిస్తే.. దర్శనం అవ్వకుండానే వెనక్కు పంపేస్తామని స్పష్టం చేసింది.

## దేశంలోని ప్రధాన జలాశయాల్లో 45శాతం తగ్గిన నీటిమట్టం.. ఎండలతో రాబోయే రోజుల్లో కష్టమే..!



**న్యూఢిల్లీ-నవభూమి:** మార్చిలోనే ఎండలు దంచికొడుతు న్నాయి. ఇప్పటికే 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ప్రాజెక్టుల్లో నీటిమట్టం వేగంగా తగ్గుతున్నది. కేంద్ర జల సంఘం నివేదిక ప్రకారం.. దేశవ్యాప్తంగా చాలా ప్రధాన జలాశయాల్లో నీటిమట్టం మొత్తం సామర్థ్యంలో 45శాతం తగ్గింది. మార్చి-మే మధ్య సాధారణం కంటే ఎక్కువ రోజులు ఎండలు ఉంటాయని వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ క్రమంలో నీటి సమస్య మరింత పెరిగే అవకాశం ఉన్నది. జలాశయాలు సాగు, తాగునీటికి కీలకం. అయితే, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా నీటి వనరులను అప్పటికే అధికంగా ఉపయోగించడం వల్ల నిల్వలు పడిపోయాయి. కేంద్ర జల సంఘం నివేదిక ప్రకారం.. ప్రస్తుతం దేశంలోని 155 ప్రధాన జలాశయాల మొత్తం సామర్థ్యం 18,080 కోట్ల క్యూబిక్ మీటర్లు కాగా.. ప్రస్తుతం మిగిలింది 8,070 కోట్ల క్యూబిక్ మీటర్ల మాత్రమే.ప్రస్తుత ఉత్తర ప్రాంతంలో జలాశయాల నీటిమట్టం మొత్తం సామర్థ్యంలో కేవలం 25శాతం మాత్రమే ఉంది. ఇందులో పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్‌లో 11 రిజర్వాయర్లు ఉన్నాయి. హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్ జలాశయాల్లో సాధారణం కంటే వరుసగా.. 36శాతం, 45శాతానికి నీటి నిల్వ పడిపోయింది. అలాగే, పశ్చిమ ప్రాంతంలోని జలాశయాల్లో నీటిమట్టం సామర్థ్యం 55శాతం, మధ్యప్రాంతంలో 49శాతం, తూర్పు ప్రాంతంలో 44శాతం నిల్వలు మాత్రమే మిగిలాయి. జలాశయాల నుంచి నీటిని ఎక్కువగా వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు. ఆ తర్వాత పారిశ్రామిక రంగం, గృహ అవసరాలకు సరఫరా అవుతున్నది. దేశంలో అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించేందుకు రెండునెలలకుపైగా సమయం ఉన్నది. ఈ క్రమంలో జలాశయాల్లో నీటిమట్టం తగ్గడంతో రబీ, ఖరీఫ్ మధ్య సాగయ్యే పంటలను ప్రభావితం చేయనున్నది.దేశంలోని 20 నదీ పరీవాహక ప్రాంతాలలో.. 14 నదీ పరీవాహక ప్రాంతాలలో వాటి సామర్థ్యంతో పోలిస్తే సగం కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నాయి. ఈ నదీ పరీవాహక ప్రాంతాలలో గంగా నది.. దాని క్రియాశీల సామర్థ్యంలో 50శాతం మాత్రమే ఉంది. గోదావరిలో 48శాతం, నర్మదలో 47శాతం, కృష్ణలో 34శాతం నీరు మాత్రమే మిగిలి ఉంది. నదీ వ్యవస్థలు దేశంలోని పెద్ద జనాభాకు నీటిపారుదల, తాగునీరు, జీవనోపాధిని అందిస్తాయి. నీటి మట్టం తగ్గడం ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవితం, జీవనోపాధి, వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

## పెరగనున్న డయాబెటిస్ ఔషధ ధరలు.. 1.7 శాతం పెరిగే అవకాశం



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మందుల ధరలు త్వరలో పెరగనున్నాయి. వీటిలో క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధుల తోసహా ఇతర వ్యాధులకు సంబంధించిన ప్రభుత్వ నియంత్రిత మందులతోపాటు ఇతర యాంటీబయాటిక్స్ కూడా ఉన్నాయి. వీటి ధరలు 1.7 శాతం పెరిగే అవకాశం ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలు బుధవారం వెల్లడించాయి.మందుల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాల ధరలు, ఇతర ఖర్చులు పెరుగుతున్న కారణంగా మందుల ధరల పెంపు ఫార్మసీ పరిశ్రమకు ఉపశమనం కలిగించగలదని అఖిల భారత కెమిస్టులు, డ్రగ్గిస్టు సంఘం(ఏఐఓసీడీ) ప్రధాన కార్యదర్శి రాజవీ సింఘాల్ తెలిపారు. కాగా, ఫార్మా కంపెనీలు అనుమతించిన ధరల పెంపు కన్నా అధికంగా మందుల ధరలు పెంచుతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని రసాయనాలు, ఎరువుల అధ్యయనంపై ఏర్పడిన పార్లమెంటరీ స్థాయీ సంఘం వెల్లడించింది.ఫార్మా కంపెనీల ఉల్లంఘనలకు సంబంధించి 307 ఘటనలను ఫార్మా డ్రగ్స్ ధరలను ఖరారు చేసే నియంత్రణ సంస్థ నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ(ఎన్‌పీపీఏ) కనుగొంది. డ్రగ్ ప్రైసెస్(కంట్రోల్) ఆర్డర్(డీపీసీఓ), 2013 ప్రకారం ఫార్మసీ డ్రగ్స్‌కు ధరలపై గరిష్ఠ పరిమితి ఉంటుంది. తయారీ సంస్థలు ఈ ధరకు మించి ఉత్పత్తులను అమ్మరాదు.

## గిన్నిస్ రికార్డులో మేక.. ప్రత్యేక ఏంటో తెలుసా?



**న్యూఢిల్లీ-నవభూమి:** దేవుడి సృష్టిలో వింతలకు, విశేషాలకు కొదువలేదు. తెలుసుకునే కొద్దీ మనకు ఆశ్చర్యం, విసుగు తప్ప వాటికి లోటు ఉండదు. ప్రస్తుతం సోషల్ మీడియా పుణ్యమా అని ప్రపంచం నలుమూలల ఉన్న వింతల్ని, విశేషాల్ని ఇంట్లో కూర్చుని మొబైల్ ఫోన్‌లో చూసేస్తున్నాము. తాజాగా, మన ఇండియాకు చెందిన ఓ మేక ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించేంత ప్రత్యేకత ఆ మేకలో ఏముంది అనుకుంటున్నారా?.. ఆ మేక కచ్చితంగా ప్రత్యేకమైనదే.. ఆ మేక ప్రత్యేకత ఏంటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..కేరళకు చెందిన పీటర్ లేను అనే వ్యక్తి పలు రకాల పశువుల్ని సాకుతూ ఉన్నాడు. వాటిలో మేకలు కూడా ఉన్నాయి. 2021లో ఓ మేక పుట్టింది. దానికి అతడు కరుంబి అని పేరు పెట్టాడు. దాన్ని ఎంతో ఆప్యాయంగా పెంచుకుంటూ ఉన్నాడు. పుట్టి నెలలు గడుస్తున్నా.. కరుంబి ఎత్తు పెరగలేదు. పొట్టిగానే ఉండిపోయింది. మిగిలిన మేకలతో పోలిస్తే కరుంబి చాలా పొట్టిది. ఆ మేకను చూసిన కొంతమంది పీటర్‌కు ఓ సలహా ఇచ్చారు. గిన్నిస్ రికార్డులో స్థానం కోసం ప్రయత్నించమన్నారు. వారి సలహా పీటర్‌కు బాగా నచ్చింది. గిన్నిస్ రికార్డు వాళ్లను సంప్రదించాడు. గిన్నిస్ రికార్డు వాళ్లు వచ్చి మేకను పరిశీలించారు. కొలతలు తీసుకున్నారు. కరుండి కేవలం 1 అడుగు 3 ఇంచులు మాత్రమే ఉంది.దాన్ని సెంటీ మీటర్లలో చెప్పాలంటే కేవలం 40 సెంటీమీటర్లు మాత్రమే. దీంతో కరుంబి పాత రికార్డును తుడిచిపెట్టింది. కొత్త రికార్డు సృష్టించింది. కరుంబి గిన్నిస్ రికార్డులోకి ఎక్కటంతో పీటర్ సంతోషం పట్టలేక పోయాడు. కరుంబి గురించి మాట్లాడుతూ.. ' కరుంబి చాలా చక్కగా అన్నిటితో కలిసిపోతుంది. మనుషులతో కూడా బాగా ప్రవర్తిస్తుంది. కరుంబి ప్రస్తుతం గర్భవతి. రెండో బిడ్డకు జన్మనివ్వబోతోంది. ఆ బిడ్డలతో మరో రికార్డు బ్రేక్ చేస్తాం'అని అన్నాడు. ఇక, కరుంబికి సంబంధించిన వీడియోను గిన్నిస్ రికార్డు వాళ్లు తమ అఫిషియల్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు.

# నటి రన్యారావుకు మళ్లీ నిరాశే.. మూడో ప్రయత్నం విఫలం



**బెంగళూరు - నవభూమి:** బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టైన కన్నడ బ్యూటీ రన్యారావుకు మూడోసారి నిరాశ తప్పలేదు. ఆమె పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌ను బెంగళూరు సెషన్ కోర్టు గురువారం తిరస్కరించింది. దుబాయ్ నుంచి అక్రమంగా 14 కిలోల బంగారం తీసుకొస్తూ మార్చి 3న బెంగళూరు అంతర్జాతీయ విమానశ్రయంలో రన్యా రావును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. మొత్తం 12.56 కోట్ల విలువైన 14 కిలోల బంగారం ఆమె దగ్గర నుంచి డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు లోతుగా సాగుతున్న కొద్దీ విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి.విదేశాల్లో బంగారం కొనుగోలుకు హవాలా సొమ్మును వినియోగించినట్లు స్వయంగా రన్యారావు అంగీకరించారని డీఆర్ఐ తరఫు న్యాయవాది మధురావు కోర్టుకు తెలియజేశారు. ఇరువురూ కలిసి 26సార్లు దుబాయ్ వెళ్లారని, ఉదయం వెళ్లి, సాయంత్రానికి వచ్చేసేవారని తెలిపారు. రన్యారావుకు బెయిలు ఇవ్వకూడదని ఆయన వాదనలు వినిపించారు. మంగళవారం ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి.. తీర్పును రిజర్వ్ చేసి.. మార్చి 27కు వాయిదా వేశారు. తాజాగా, గురువారం తీర్పును వెలువరించిన సెషన్స్ కోర్టు.. బెయిల్‌ను తిరస్కరించింది. ఆమెపై ఉన్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని, తక్షణమే బెయిలు ఇవ్వడం కుదరదని చెప్పింది. అయితే,రన్యారావును ఇరికించేందుకు కుట్ర జరుగుతోందని ఆమె తరఫు న్యాయవాది కిరణ్ జవళి ఆరోపించారు.ఈ కేసులో మరో నిందితుడు నటుడు తరుణ్ రాజ్ బెయిల్ పిటిషన్‌పై కూడా కోర్టు నిర్ణయం వెలువడాల్సి ఉంది. రన్యా రావు పంపిన డబ్బుతోనే తరుణ్ రాజ్.. దుబాయ్ నుంచి బ్యాంకాక్, జెనీవాకు బంగారాన్ని అక్రమంగా రవాణా చేసేవాడని డీఆర్ఐ ఆరోపించింది. హొటల్ వ్యాపారి తరుణ్‌రాజ్, రన్యారావు మిత్రులని... వీరిద్దరూ 2023లో దుబాయ్‌లో విరా డైమండ్స్ ట్రేడింగ్ అనే పేరుతో కంపెనీని స్థాపించినట్టు కోర్టు తెలిపారు. అక్రమంగా తీసుకొచ్చిన బంగారాన్ని సాహిల్ జైన్ అనే వ్యాపారి ద్వారా విక్రయించినట్టు గుర్తించారు. సాహిల్‌ను డీఆర్ఐ అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. దీంతో ఇప్పటివరకు బంగారం అక్రమ రవాణా కేసులో ముగ్గుర్ని అరెస్ట్ చేసినట్టయ్యింది.

## ఓలా, ఉబర్‌లకు బిగ్ షాక్.. కొత్త యాప్ తీసుకురానున్న మోదీ సర్కార్

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో ఎక్కడికి వెళ్లాలన్నా బైక్, ఆటో, కారు బుక్ చేసుకుని వెళ్తూ ఉన్నాం. ఇందుకోసం జనం ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి ట్యాక్సీ సంస్థలకు సంబంధించిన యాప్‌లలో తాము ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా ట్యాక్సీ బుక్ చేసుకుంటున్నారు. అయితే ఈ ఓలా, ఉబర్ కంపెనీల దోపిడీకి అటు కస్టమర్లు.. ఇటు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా సంస్థలు భారీగా లాభాలు తీసుకుని.. డ్రైవర్లకు తక్కువ చెల్లిస్తూ.. ప్రయాణికుల నుంచి మాత్రం ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నాయి. అయితే ఇలాంటి ఆగడాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది.డ్రైవర్లకు లాభాలు కలిగించేలా సహకార్ ట్యాక్సీ పేరుతో కొత్త తరహా యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ సహకార్ ట్యాక్సీ యాప్ గురించి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ వేదికగా ఒక ప్రకటన చేశారు. ఓలా, ఉబర్‌లకు చెక్ పెట్టి.. డ్రైవర్లకు లాభం చేకూర్చేందుకు సహకార్ టాక్సీని తీసుకురాబోతున్నట్లు అమిత్ షా తెలిపారు.ఈ సహకార్ టాక్సీ యాప్ కూడా ఓలా, ఉబర్ సంస్థల లాగే ప్రయాణికులకు సర్వీసులు అందిస్తుందని చెప్పారు. బైక్‌లు, టాక్సీలు, ఆటోలు నడిపే డ్రైవర్లు.. ఈ సహకార్ యాప్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చని అమిత్ షా వెల్లడించారు. ఈ సహకార్ టాక్సీ యాప్.. మిగిలిన ట్యాక్సీ సర్వీసుల లాగా డ్రైవర్ల దగ్గరి నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయదని.. ప్రయాణికులు చెల్లించిన మొత్తం డబ్బు డ్రైవర్లకే అందుతుందని తెలిపారు.

సాధారణంగా ఓలా, ఉబర్ వంటి కంపెనీలు.. కస్టమర్ల వద్ద తీసుకున్న ఛార్జీల్లో భారీగా కోతలు విధించి.. తక్కువ డబ్బును డ్రైవర్లకు, రైడర్లకు చెల్లిస్తున్నాయి. దీంతో తమ కష్టానికి ఫలితం రావడం లేదని.. డ్రైవర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో కస్టమర్లు కూడా ఛార్జీల మోతతో అల్లాడిపోతున్నారు. ఈ సమస్యను పరిష్కారించేందుకు కేంద్రం ఈ సహకారీ టాక్సీ యాప్‌ను తీసుకువచ్చింది.

తమ నినాదం సహకార్ సే సమృద్ధి అని.. అయితే అది కేవలం నినాదాలకే పరిమితం చేయమని.. కచ్చితంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అమిత్ షా తెలిపారు. ఈ సహకార్ యాప్ తయారీ కోసం.. కేంద్ర ప్రభుత్వం గత మూడున్నర ఏళ్లుగా కృషి చేసిందని.. డ్రైవర్లకు లాభాలు అందించే ఈ యాప్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

# కామెడీ ఆపండి యోగిజీ..

## యూపీ సీఎంకి స్టాలిన్ కౌంటర్




**చెన్నై-నవభూమి:** త్రిభాషా సూత్రంపై ముఖ్యంగా హిందీ విషయంలో కేంద్రంతో తమిళనాడులోని డీఎంకే సర్కారు ఢీ అంటే ఢీ అంటోన్న విషయం తెలిసిందే. ఈ విషయంలో తమిళనాడు సీఎంపై ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శలు గుప్పించారు. త్రిభాషా సూత్రానికి వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న ఎంకే స్టాలిన్ వైఖరి సరిగా లేదంటూ యోగి విమర్శించారు. తాజాగా, ఈ విమర్శలకు స్టాలిన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. యూపీ సీఎం మాటలు వ్యంగ్యంగా లేవని.. పొలిటికల్ బ్లాక్ కామెడీ చేస్తున్నట్లుగా ఉన్నాయంటూ దీటుగా జవాబిచ్చారు. ఏ భాషకూ తమిళనాడు వ్యతిరేకం కాదు.. కానీ అహంకారంతో బలవంతంగా మీ విధానాలకు రుద్దేందుకు ప్రయత్ని స్తున్న బీజేపీ.. మా పోరాటానికి భయపడిన ఇలా మాట్లాడుతోందని వ్యాఖ్యానించారు.

ఏఎన్ఐ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. తమిళనాడు సీఎంను టార్గెట్ చేశారు. ఎన్నికల్లో ఓటు బ్యాంకుకు ఎక్కడ దెబ్బ పడుతుందేమోననే భయాందోళనలతో ప్రాంతీయ, భాషా విభేదాలను సృష్టించేందుకు స్టాలిన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపిం చారు..“సంస్కృతం తర్వాత అత్యంత పురాతన భాష తమిళంపై మాకు గౌరవం ఉంది... కానీ హిందీని ఇంతలా ఎందుకు ద్వేషించడం.. ఉత్తరప్రదేశ్ యూనివర్సిటీల్లో తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం తదితర భాషలను బోధిస్తున్నపుడు.. తమిళనాడులో హిందీ బోధిస్తే తప్పేంటి?” అని ప్రశ్నించారు.

డీలిమిటేషన్‌పై కేంద్ర హోంమంత్రి స్పష్టంగా మాట్లాడిన తర్వాత కూడా రాజకీయ ఎజెండాతో సమావేశం నిర్వహించడానికి ప్రయత్నించడం సమంజసం కాదు.. డీఎంకే పార్టీవి సంకుచిత రాజకీయాలు' అని మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై ఎక్స్ (ట్విట్టర్)లో స్టాలిన్ స్పందించారు. “ద్విభాషా సూత్రం, డీలిమిటేషన్ పై తమిళనాడు వైఖరిని దేశం మొత్తం సమర్థిస్తుంది... బీజేపీ తీరుపై మండిపడు తున్నారు.. ఈ సమయంలో గౌరవనీయులైన యోగి ఆదిత్యనాథ్ ద్వేషం గురించి మాకు లెక్చర్లు ఇవ్వాలనుకుంటున్నారా? మమ్మల్ని వదిలేయండి.. ఇది వ్యంగ్యంగా చెప్పడం లేదు.... రాజకీయ బ్లాక్ కామెడీలా ఉంది.. మేము ఏ భాషను వ్యతిరేకించం. బలవంతంగా రుద్దడాన్ని, దురభిమానాన్ని మాత్రమే వ్యతిరేకిస్తాం... ఇది ఓట్ల కోసం అల్లర్లు సృష్టించేందుకు చేసే రాజకీయాలు కాదు. గౌరవం, న్యాయం కోసం జరుగుతున్న యుద్ధం' అని ఆయన అన్నారు.

## లాలూ యాదవ్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదనలు.. బిహార్ అసెంబ్లీ ఏం చేసిందంటే?



**బిహార్-నవభూమి:** ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. లాలూ యాదవ్‌కు భారతరత్న ప్రకటించాలని.. ఎప్పటినుంచో ఆ పార్టీ డిమాండ్ చేస్తుండగా.. తాజాగా బిహార్ అసెంబ్లీ ఆ ఆశలపై నీళ్లు చల్లింది. భారతరత్న పురస్కారం కోసం లాలూ ప్రసాద్ యాదవ్ పేరును కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఆర్జేడీ నేతలు కోరగా.. ఆ ప్రతిపాదనలను బిహార్ శాసనసభ తిరస్కరించింది. దీనిపై ఆర్జేడీ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

మన దేశంలో ఇచ్చే అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న. ఏటా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే భారతరత్న అవార్డు కోసం అన్ని రాష్ట్రాలు పలువురి పేర్లను సిఫారసు చేస్తూ ఉంటాయి. అయితే దేశవ్యాప్తంగా ఎంతోమందికి భారతరత్న ఇవ్వాలనే డిమాండ్లు వెల్లువెత్తుతూనే ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం.. తమ వద్దకు వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి.. అందులో నుంచి ఎంపిక చేసి.. వారికి భారతరత్న ప్రకటించడం సంప్రదాయం. అయితే రాష్ట్రీయ జనతా దళ్-ఆర్జేడీ చీఫ్, బిహార్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు దేశ అత్యున్నత పురస్కారం అయిన భారతరత్న ఇవ్వాలని ఆ పార్టీ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. తాజాగా మరోసారి బిహార్ అసెంబ్లీలో ఈ ప్రతిపాదనను తీసుకురాగా.. అసెంబ్లీ దాన్ని తిరస్కరించడం గమనార్హం.లాలూ యాదవ్‌కు భారతరత్న ఇవ్వాలనే ప్రతిపాదనను బుధవారం బిహార్ అసెంబ్లీ తిరస్కరించింది. ఆర్జేడీ ఎమ్మెల్యే ముఖేష్ రోషన్ లాలూ భారతరత్న ప్రతిపాదనను మరోసారి బిహార్ అసెంబ్లీలో ప్రతిపాదిస్తూ.. లాలూ యాదవ్ పేరును కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని బిహార్ ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే ముఖేష్ రోషన్ చేసిన ప్రతిపాదనపై స్పందించిన.. బిహార్ అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి విజయ్ కుమార్ చౌదరి.. ఈ ఏడాది లాలూ యాదవ్‌కు భారతరత్న కోసం ఎలాంటి ప్రతిపాదన లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి లాలూకు భారతరత్న అవార్డు సిఫారసు చేసే ప్రతిపాదనపై బిహార్ ప్రభుత్వం దృష్టి పెట్టలేదని చెప్పారు. ప్రతీ ఏడాది భారతరత్న, పద్మ అవార్డుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సిఫారసులు చేస్తుందని వెల్లడించారు.అంతేకాకుండా ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన ఎమ్మెల్యే ముఖేష్ రోషన్.. తన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని మంత్రి విజయ్ కుమార్ చౌదరి కోరారు. అయితే దానికి ఎమ్మెల్యే ముఖేష్ రోషన్ అంగీకరించలేదు. దీంతో స్పీకర్ నంద్ కిషోర్ యాదవ్ మూజువాణి ఓటుతో లాలూకు భారతరత్న ఇవ్వాలన్న ప్రతిపాదనను తిరస్కరించారు. అసెంబ్లీలోని మెజారిటీ సభ్యులు దీనికి మద్దతు పలికారు.ఈ ఏడాది చివరలో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల వేళ.. బిహార్ ప్రజల్లో భావోద్వేగాలు పెంపొందించేందుకు ఆర్జేడీ చేసిన ప్లాన్‌లో భాగంగానే ఇలా లాలూకు భారతరత్న ఇవ్వాలని ఆ పార్టీ చూస్తోందని అధికార జేడీయూ కూటమి ఆరోపిస్తోంది. అయితే లాలూ యాదవ్ సామాజిక న్యాయం, వెనకబడిన తరగతుల సాధికారతకు కృషి చేశారని.. ఆయన భారతరత్న అందుకోవడానికి అర్హులు అని ఎమ్మెల్యే ముఖేష్ రోషన్ పేర్కొన్నారు. ఇక బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు అన్ని పార్టీలు సిద్ధం అవుతున్నాయి.

## మైసూర్ క్యాంపస్ నుంచి మరి కొంతమంది ట్రైనీల తొలగింపు.. వారికి ఓ ఆఫర్ ఇచ్చిన సంస్థ

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేయాలంటూ ఇటీవలే ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యల నుంచి.. ఉద్యోగులకు లేఆఫ్స్, ఫ్రెషర్స్ విషయంలో సంస్థ తీరు, శాలరీ హైక్‌లు వంటి కారణాలతో నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఇప్పుడు తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు క్యాంపస్ (%వీఎంబతీబ ఝుఎజూబం%) లో శిక్షణ పొందుతున్న 30 నుంచి 45 మంది ట్రైనీలను తొలగించినట్లు తెలుస్తోంది. ఇంటర్నల్ అసెస్‌మెంట్‌లో ఉత్తీర్ణత సాధించకపోవడంతో వారిని తొలగించినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.కాగా ఇటీవలే మైసూరు క్యాంపస్‌లో శిక్షణ పొందుతున్న దాదాపు 400 మందికిపైగా ట్రైనీలకు సంస్థ లేఆఫ్‌లు ప్రకటించిన విషయం తెలిసిందే. కంపెనీ నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇక ఈ వ్యవహారం ప్రధాని కార్యాలయానికి చేరడంతో కేంద్ర కార్మిక శాఖ విచారణకు కూడా ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఇన్ఫీ కొత్త ఆలోచన చేసింది. తాజాగా తిరస్కరణకు గురైన ట్రైనీలకు ఓ ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్ రోల్ కింద రిక్రూట్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. దీని కింద 12 వారాల పాటూ శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిసింది. ఇక లేఆఫ్‌కు గురైన ట్రైనీలందరికీ రిలీవింగ్ లెటర్‌తోపాటు ఒక నెల ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించేందుకు సిద్ధమైంది.బీపీఎమ్ మార్గాన్ని తీసుకోవడానికి ఇష్టపడని ట్రైనీలకు కంపెనీ మైసూరు నుంచి బెంగళూరుకు రవాణాతో పాటు వారు తమ స్వస్థలానికి చేరుకోవటానికి అయ్యే ప్రయాణ ఖర్చులను కూడా భరించనున్నట్లు తెలిసింది. అవసరమైతే ట్రైనీలు తమ తొలగింపు చివరి తేదీ వరకు మైసూర్‌లోని ఎంప్లాయి కేర్ సెంటర్ (%జుఎజూశ్రీశీఎవవ ఝుతీవ జవఅ్‌తీవ%)లో వసతిని పొందవచ్చని వెల్లడించింది. క్యాంపస్ వీడాలనుకునే వారు మార్చి 27 లోపు దానికి సంబంధించిన వివరాలను పంచుకోవాలని కంపెనీ వెల్లడించింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వెలువడుతున్నాయి.

## ట్రైనీలకు ఇన్ఫోసిస్ అల్టిమేటం..!



**న్యూఢిల్లీ-నవభూమి:** రెండేళ్ల క్రితం ఫ్రెషర్ల పట్ల కఠిన వైఖరిని ప్రదర్శించిన ఇన్ఫీ.. గతేడాది వారిని విధుల్లోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, అందులోని కొందరు ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. ఫిబ్రవరి 7వ తేదీన కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు క్యాంపస్‌లో శిక్షణ పొందుతున్న దాదాపు 400 మంది ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించింది. వరుసగా మూడు సార్లు అంచనా పరీక్షల్లో విఫలమైన కారణంగా వారిని తొలగిస్తున్నట్లు తెలిపింది. ట్రైనీలను 50 మందితో కూడిన బ్యాచ్‌లుగా పిలిచి వారితో మ్యూచువల్ సెపరేషన్ లెటర్లపై సంతకాలు చేయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. సాయంత్రం 6 గంటల్లోపు ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసింది. అయితే, ట్రైనీల తొలగింపుపై ఇన్ఫీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. లేఆఫ్‌లకు గురైన ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. లేఆఫ్‌లకు గురైన ట్రైనీలు తాజాగా ప్రధాని కార్యాలయం తలుపులు తట్టినట్లు తెలుస్తోంది.మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి..కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు క్యాంపస్ లో శిక్షణ పొందుతున్న దాదాపు 400 మందికిపైగా ట్రైనీలకు సంస్థ లేఆఫ్‌లు ఇవ్వడం తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం ప్రధాన మంత్రి కార్యాలయానికి చేరింది. బలవంతపు లేఆఫ్‌లపై ట్రైనీలు పీఎంవోకు ఫిర్యాదు చేశారు. ఈ తొలగింపులపై ప్రధానమంత్రి కార్యాలయానికి 100కు పైగా ఫిర్యాదులు అందాయి. ఈ విషయంలో జోక్యం చేసుకొని తమ ఉద్యోగాలు తమకు తిరిగి ఇప్పించాలంటూ ట్రైనీలు కోరారు. అంతేకాదు, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఈ వ్యవహారంపై కేంద్ర కార్మిక శాఖ కూడా స్పందించింది. ఈ మేరకు కర్ణాటక కార్మిక శాఖకు ఫిబ్రవరి 25న నోటీసులు పంపింది. ఈ అంశంపై దర్యాప్తు చేసి కేంద్రానికి నివేదిక అందించాలని నోటీసుల్లో పేర్కొంది.


## ఏప్రిల్ 6న అయోధ్య రామయ్యకు సూర్య తిలకం..!

**న్యూఢిల్లీ-నవభూమి:** శ్రీరామ నవమి వేడులకు అయోధ్య సిద్ధమవుతున్నది. నవమి వేడుకల సంబంధించిన షెడ్యూల్‌ను రామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. ఏప్రిల్ 6న నవమి సందర్భంగా ఆలయంలో బాల రామయ్య ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు చేయడంతో పాటు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు. సూర్య కిరణాలు దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ఈ వేడుకను తిలకించేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేసింది. నవమి వేడుకల రోజున ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాల జరుగనున్నాయి. ఇక మధ్యాహ్నం 12 గంటలకు హారతి అనంతరం సూర్య తిలకం కార్యక్రమం ఉండనున్నది. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు.

## మూడు మార్గాల్లో ఆర్‌ఆర్‌టీఎస్ సేవలు



**చెన్నై-నవభూమి:** రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా, గంటకు 160 కి.మీ హైస్పీడ్‌(తో పరుగులు తీసే రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ (ఆర్‌ఆర్‌టీఎస్) మార్గాల అభివృద్ధికి సాధ్యాసాధ్యాలపై నివేదిక సిద్ధం చేసేందుకు చెన్నై మెట్రోరైల్ లిమిటెడ్ (సీఎంఆర్‌ఎల్) టెండర్లు ఆహ్వానించింది. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఈ నెల 14న ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. విస్తృతమైన పట్టణీకరణ పరిగణలోకి తీసుకొని అతి వేగంతో కూడిన రైలు రవాణా అభివృద్ధి చేసేలా సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయనున్నట్లు ప్రకటించారు. ఆ ప్రకారం, చెన్నై-దిండివనం-విల్లుపురం, చెన్నై-కాంచీపురం-వేలూరు కోయంబత్తూర్-తిరుప్పూర్-ఈరోడ్-సేలం తదితర మూడు మార్గాల్లో సీఎంఆర్‌ఎల్ సర్వే చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో, ఆర్‌ఆర్‌టీఎస్ రైలు రవాణా సేవల సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి నివేదిక అందించే సంస్థ ఎంపికకు సీఎంఆర్‌ఎల్ టెండర్లు ఆహ్వానించింది. చెన్నై-చెంగల్పట్టు మీదుగా దిండివనం వరకు 160 కి.మీ వేగంతో ఆర్‌ఆర్‌టీఎస్ రైలు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అలాగే, చెన్నై-కాంచీపురం మార్గంగా వేలూరుకు 160 కి.మీ వేగంతో, కోవై నుంచి తిరుప్పూర్, ఈరోడ్ మీదుగా సేలంకు హైస్పీడ్ రైళ్లు నడుపనున్నారు. కాగా, గంటకు అధికంగా 160 కి.మీ వేగంతో వెళ్లేలా ఆర్‌ఆర్‌టీఎస్ రవాణా ఢిల్లీ-మీరట్ మధ్య అందుబాటులో ఉంది.



## వర్గీకరణ సమస్య కుల నిర్మూలన దృక్పథం

రాజ్యం అందులో భాగమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొదటి నుండి రిజర్వేషన్లను అమలు చేయడంలో గాని, వెనుకబడిన కులాలకు ఫలాలు అందించడంలో గాని పూర్తిగా విఫలమయ్యారు. కనుక అందరికీ సమాన అవకాశాలు కల్పించినా అన్ని కులాలు సమానంగా అవకాశాలను అందుకోలేదు. దీనికి పాలక కులాల దీర్ఘకాలిక నిర్లక్ష్యం తోడైంది. ఈ అణగారిన కులాలను ఓటు బ్యాంకుగా పరిగణించి, రాజకీయ స్వార్థంతో రాజ్యాంగబద్ధంగా రావలసిన వాటాలను అందించలేదు. ఉదాహరణకు రిజర్వేషన్లు ఉపయోగించుకోవడానికి విద్య అత్యంత కీలకమైనది. ఇందులో ఉన్న అన్ని కులాలకు పాఠశాల విద్య, కాలేజీ విద్య, యూనివర్సిటీ విద్య, సాంకేతిక విద్య అందించకుండా, విద్యా సంస్థలను వారికి అందుబాటులోకి తేకుండా జాగ్రత్త పడ్డారు. ఫలితంగా అత్యధికంగా వెనుకబడిన కులాలకు విద్యయే లేకుండా పోయింది. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా విద్యను కొంతమందికే గాని అందరికీ అందే విధంగా చూడకుండా దానిని ఎన్నికల స్వార్థ రాజకీయాలకు ఉపయోగపడేలా చేశారు. అంతేగాని అది ఒక రాజ్యాంగపరమైన సామాజిక న్యాయంగా పరిగణించ లేదు. ఫలితంగా మెజారిటీ కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయి. అయితే ఈ అణగారిన కులాలలో చారిత్రకంగా ముందంజలో ఉన్న కొన్ని కులాలలోని కొంతమంది ఎంతో కొంత విద్యావకాశాలను, ఉద్యోగావకాశాలను పొందడం సహజం.

ఇలా కొంత ప్రయోజనం పొందినవాళ్లను స్వార్థ రాజకీయ పార్టీలు, ప్రభుత్వ రంగ సంస్థల అధిపతులు తమ స్వార్థం కోసం వాడుకొని రిజర్వేషన్లను పూర్తిగా అమలు చేయకుండా, అత్యంత వెనుకబడిన పీడిత కులాలకు చేరకుండా, ఆయా కులాలలో కూడా అత్యధికంగా వెనుకబడిన కుటుంబాలకు చేరకుండా చూశారు. ప్రభుత్వాలు ఐదేళ్ళకు ఒకసారైనా రిజర్వేషన్ల అమలు గురించి సమీక్ష జరపకుండా, రిజర్వేషన్లు పొందిన వాళ్లలో కొద్ది మందిని తమకు ఊడిగం చేసే విధంగా తయారు చేసుకున్నారు. ఫలితంగా ఫలాలు పొందిన వాళ్ళలో చాలామంది తమ సొంత ప్రయోజనాల కోసం తమ సంబంధిత కులాలనే కాకుండ తమ కులంలోని వెనుకబడిన కుటుంబాలను గాలికి వదిలేసారు. పూలే, అంబేడ్కర్, పెరియార్ ఆలోచనల ప్రకారం రిజర్వేషన్ల విధానం కులరహిత సమాజం కోసం అన్ని రకాల అసమానతలు లేని సమసమాజం నిర్మాణ దిశగా నడవాలి. కాని పాలకులు ఈ విధానాన్ని కుల వ్యవస్థను బలోపేతం చేసే దిశగా దిగజార్చారు. నిజానికి రిజర్వేషన్లు పొందిన వ్యక్తులు రెండు రకాల పోరాటాలు చేయవలసి ఉన్నది. ఒకటి వారు పని చేస్తున్న సంస్థలలో అణగారిన కులాలకు ప్రాతినిధ్యం, జనాభా దామాషా ప్రకారం పెంచటానికి చేయవలసిన పోరాటం. రెండవది పౌర సమాజంలో అణగారిన కులాల పైన ఆధిపత్య కులాలు సాగిస్తున్న దోపిడీ, దౌర్జన్యాలు, హత్యలకు వ్యతిరేకంగా జరపవలసిన పోరాటంలో వీలైన చోట ప్రత్యక్షంగా, కానిచోట పరోక్షంగా పాల్గొని, ఇతరులను పాల్గొనే విధంగా చైతన్య పరిచే పోరాటం. ముందు వరుసలో ఉండి రిజర్వేషన్లు పొందిన వ్యక్తులు ఈ రెండు పోరాటాలు అవసరం ఉన్నంత మేరకు చేయలేదు. కొంత మేరకు సైద్ధాంతిక, రాజకీయ పోరాటం చేసి అణగారిన కులాలను ఐక్యం చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉత్తరప్రదేశ్‌లో కూడా ఈ సమస్యను పరిష్కరించలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని కారంచేడు, చుండూరు కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటం చేసి ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాల్ని సాధించుకున్న దళిత ఉద్యమం కూడా ఈ సమస్యను పరిష్కరించుకోలేకపోయింది. దేశ వ్యాపితంగా పెద్ద ఎత్తున ఒక ఉద్యమంగా ఈ జమిలి పోరాటాలు చేయకపోవడం వలన ఈ అణగారిన కులాల్లో రిజర్వేషన్లు పొందటంలో కుల అసమానతలు మరింత పెరిగాయి. స్వాతంత్ర్యానంతరం రాజ్యాధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కాని తర్వాత కాలంలో కాంగ్రెస్ నాయకత్వంలో నడిచిన యూపీఏ ప్రభుత్వం కాని, భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో నడుస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వం కాని మనువాద దృక్పథంతో ఈ వ్యక్తులను జమిలి పోరాటాలు చేయకుండా చాలా జాగ్రత్త వహించి, కొద్ది మంది వ్యక్తులనే అణగారిన కులాల ప్రతినిధులుగా చిత్రీకరించి, వీరిలో అట్టడుగున ఉన్న కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందకుండా చేశారు. ఈ కులాలలో అసమానతలు పెంచి, వైరుధ్యాలు సృష్టించి వాళ్ల ముందున్న కులాలను పీడకులుగా, వెనకబడ్డ కులాలను పీడితులుగా చిత్రీకరించి, పీడితులనే శత్రువులుగా చూపించి తమాషా చూస్తున్నారు. అంతే కాకుండా రిజర్వేషన్లను అంతమొందించే సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలను తీసుకొచ్చిన పాలకులు వీరిని మద్దతు ఇచ్చే విధంగా తయారుచేసి పావులుగా వాడుకుంటున్నారు. ఇప్పటికైనా పీడిత కులాలు ఈ మనువాద పార్టీల కుట్రలకు, కుయుక్తులకు బలి కాకుండా ఈ సమస్యను ప్రజాస్వామికంగా, సామాజిక న్యాయ ప్రాతిపదికన పరిష్కరించుకోవాలి. ఇప్పుడు రాజ్యాంగపరంగానైనా అణగారిన కులాలు సంఘటితమై జనాభా దామాషా ప్రకారం పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంచుకోవాలి. ఇది దేశవ్యాప్తంగా జరగటానికి రాజ్యాంగంలో అవసరమైన సవరణలు తీసుకురావడానికి పోరాటం చేసి మరింత సంఘటితమై రాజ్యాధికారం కోసం పోరాడాలి. అయితే ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో తలెత్తిన వర్గీకరణ సమస్య పరిష్కారానికై భేషజాలకు పోకుండా కావలసిన గణాంకాలు, సమాచారం ప్రాంతాల వారీగా నిజాయితీగా, నిష్పక్షపాతంగా సేకరించాలి. ఈ సమస్య పరిష్కారం కొరకై కొన్ని ప్రతిపాదనలు మేము చర్చ కోసం మీముందు పెడుతున్నాం. మొదటి పద్ధతి: 1) ఇప్పటికీ బడి ముఖం చూడని, ఎటువంటి ఉద్యోగాలు పొందని అత్యంత వెనుకబడిన కులాలను ఒక ప్రత్యేక సమూహంగా లేదా గ్రూపుగా ఏర్పాటు చేసి వీరికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. 2) ఎస్సీ కులాలలో ఇప్పటికే కొద్ది తేడాలతో రిజర్వేషన్ల ప్రతిఫలాలను అనుభవిస్తున్న మాల మాదిగ కులాలను ఒక సమూహంగా లేదా గ్రూపుగా చేసి వీరికి రెండవ ప్రాధాన్యత ఇవ్వాలి. రెండవ పద్ధతి: 1) అత్యధికంగా వెనుకబడిన, మాదిగ అనుబంధ కులాలను ఒక సమూహంగా లేదా గ్రూపుగా చేసి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. 2) అలాగే అత్యధికంగా వెనుకబడిన మాల అనుబంధ కులాలను ఒక సమూహంగా లేదా గ్రూపుగా చేసి రెండవ ప్రాధాన్యత ఇవ్వాలి. 3) మాదిగ కులాన్ని ఒక గ్రూపుగా చేసి మూడవ ప్రాధాన్యత ఇవ్వాలి. 4) అలాగే మాల కులాన్ని ఒక గ్రూపుగా చేసి నాలుగవ ప్రాధాన్యత ఇవ్వాలి.

అయితే ఇక్కడ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. అంటరానితనం, కులపీడనే రిజర్వేషన్లకు క్రైటేరియా అనేది మరిచి పోకూడదు. ఇప్పటివరకూ రిజర్వేషన్ల ద్వారా కొన్ని షెడ్యూల్డ్ కులాలు ఆర్థికంగా, రాజకీయంగా విద్య, ఉద్యోగ రంగాలలో ఎంతో కొంత మేరకు అభివృద్ధి చెందిన ఒక సమూహం ముందుకు వచ్చింది.

# ఉస్మానియా ప్రతిష్ఠకూ, ఏడో హామీకీ విరుద్ధం!?




విద్యార్థులలో, ప్రజాస్వామిక ఆలోచనాపరులలో, ప్రతిపక్ష పార్టీలలో, మొత్తంగా తెలంగాణ పౌరసమాజంలో ఆందోళనకు దారి తీసిన ఉస్మానియా విశ్వవిద్యాలయ తాజా సర్క్యులర్ ఇటు వందేళ్ళు పైబడిన చారిత్రక వారసత్వానికీ, ప్రతిష్ఠకూ భంగకరం. అంతేగాక, ప్రస్తుత అధికార పక్షం, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఏడో హామీకీ పూర్తిగా వ్యతిరేకం. ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సంతకంతో మార్చి 13 తేదీతో వెలువడిన ఈ సర్క్యులర్ విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తినీ, రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక ప్రవర్తననూ, నిరసన తెలిపే ప్రాథమిక హక్కునూ కాలరాస్తున్నది. విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించి విశ్వవిద్యాలయ నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నారంటూ విశ్వవిద్యాలయ అధికారులు ఐదు రకాల చర్యలను నిషేధిస?్తరీ ఆ సర్క్యులర్ విడుదల చేశారు: 1) ట్రెస్ పాసింగ్ (అనుమతి లేకుండా చొరబడడం). 2) ధర్నాలు, ఆందోళనలు నిర్వహించడం. 3) నినాదాలు ఇవ్వడం. 4) పాలనాధికారులు, సిబ్బంది తమ విధులు నిర్వర్తించకుండా అడ్డుకోవడం. 5) విశ్వవిద్యాలయ సిబ్బందికీ, అధికారులకూ వ్యతిరేకంగా అసభ్యకరమైన, బూతుల భాష మాట్లాడడం. "ఎవరైనా వ్యక్తి ఈ చర్యలకు పాల్పడినట్టుగా తేలితే, ఆ వ్యక్తి మీద చట్టప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయి" అనే హెచ్చరిక కూడా చేశారు. విశ్వవిద్యాలయ పద్ధతులతో నిజమైన సమస్య తలెత్తినప్పుడు విద్యార్థులు మొదట తమ సంస్థ స్థాయిలో సంబంధిత అధికారిని సంప్రదించాలని, ఆ తర్వాతనే రిజిస్ట్రార్‌కు, ఇతర అధికారులకు, "ముందస్తు అనుమతితో" తమ ప్రాతినిధ్యం ఇచ్చుకోవాలని కూడా సలహా ఇచ్చారు. విశ్వవిద్యాలయంలో అన్ని విద్యార్థి సంఘాలూ ఈ సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టాయి. అధికారపక్షపు అనుబంధ విద్యార్థి సంఘ నాయకులతో సహా విద్యార్థి సంఘాల నాయకులందరూ ఈ అప్రజాస్వామిక సర్క్యులర్‌ను నిరసిస్తూ బంద్ పాటించారు. పోలీసులు ఆర్ట్స్ కాలేజీ భవనంలోకి ప్రవేశించి విద్యార్థుల మీద బలప్రయోగం సాగించడం, విద్యార్థినీ విద్యార్థులను అక్రమంగా ఎత్తుకుపోయి పోలీసు వాహనాల్లో విసరడం వంటి చర్యలను లైవ్ టెలివిజన్ సాక్షిగా సమాజమంతా చూసింది. ఒకవైపు ఇలా విద్యార్థుల అక్రమ నిర్బంధం, తరలింపు జరుగుతుండగానే ఎందరో విద్యార్థి నాయకులు ఈ నిర్బంధ సర్క్యులర్ పట్ల నిరసనను ప్రకటించారు. సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ కూడా ఈ సర్క్యులర్‌ను ఖండించి వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని ప్రతిపక్షాలూ రంగంలోకి దిగాయి. రాష్ట్ర శాసనసభలో అధికారపక్షపు మిత్రపక్ష శాసనసభ్యులు కూడా సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సర్క్యులర్ గురించీ, వెల్లువెత్తుతున్న నిరసన గురించీ, ప్రభుత్వ మౌనం గురించీ చర్చించవలసిన విషయాలెన్నో ఉన్నాయి. ఈ సర్క్యులర్ ఒక విద్యా సంస్థకు, విద్యా సంబంధమైన స్వతంత్ర, ప్రజాస్వామిక, చర్చా, మేధా వాతావరణానికి తగిన భాషలో ఎంతమాత్రమూ లేదు. ప్రతి సామాజిక సమస్యనూ శాంతిభద్రతల సమస్యగా మాత్రమే చూసే పోలీసు పరిభాషలో ఉంది. "సంస్కృతి అన్నమాట వినబడగానే నా చెయ్యి రివాల్వర్ మీదికి పోతుంది" అని హిట్లర్ దగ్గర పోలీసు మంత్రి గోరింగ్ అన్నట్టు, విద్యార్థి ఆందోళన అనగానే పోలీసు పరిభాష వచ్చినట్టుంది. ఈ పరిభాషలో సమస్యలను అర్థం చేసుకోవడం, వాటికి సామరస్యపూర్వక చర్చలో పరిష్కారాలు వెతకడం ఉండదు. ఉక్కుపాదంతో అణచివేస్తే సమస్యలు లేకుండా పోతాయనే ధూర్త వైఖరి అది. "ట్రెస్‌పాసింగ్" అనే న్యాయశాస్త్ర పారిభాషిక పదం ఒకరి సొంత ఆస్తిలోకి మరొకరు అనుమతి లేకుండా చొరబడటానికి సంబంధించినది. కాని విద్యా సంస్థలు కొద్ది కాలం అధికారంలో ఉండే వైస్ ఛాన్సలర్‌కో, ఇతర అధికారులకో సొంత ఆస్తులు కావు. అధ్యాపకుల, విద్యార్థుల ఆస్తులు కూడా కావు. అవి సామాజిక ఆస్తులు. సమాజం తన భవిష్యత్తరాలను తయారు చేసుకోవడానికి నెలకొల్పుకున్న కేంద్రాలు విద్యాలయాలు. అవి బహిరంగ సామాజిక స్థలాలు. ఒక విద్యాలయం గురించి "ట్రెస్‌పాసింగ్" అనే మాట వాడడమే పూర్తిగా అర్థరహితం, అనుచితం. నిజానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం మధ్య నుంచి రెండు ప్రధాన రహదారులతో "ట్రెస్‌పాసింగ్" అనే మాటకే అర్థం చెరిపేసింది. ధర్నాలు, ఆందోళనలు నిర్వహించడం మీద గంపగుత్తగా నిషేధం విధించడం రాజ్యాంగ వ్యతిరేకం. తమ నిరసన ప్రకటించడానికి ప్రజలకు ధర్నా, ఆందోళన, ప్రదర్శన, ఊరేగింపు, సభ, సమావేశం జరుపుకోవడం వంటి అనేక హక్కులు ఉన్నాయని గుర్తించి, రాజ్యాంగ అధికరణం 19 ఆ హక్కుకు హామీ ఇచ్చింది. అందులో భాగమే విద్యార్థుల ధర్నాల, ఆందోళనల హక్కు కూడా. ఆ హక్కును నియంత్రించడానికి ప్రత్యేక సందర్భాల్లో రాజ్యానికి అధికారం ఉందని చెపుతూ కూడా, రాజ్యాంగం స్పష్టంగా ఆ అధికారాన్ని "సహేతుకమైన ఆంక్షలు విధించడానికి" మాత్రమే పరిమితం చేసింది. మొత్తంగా ఆ హక్కును రద్దు చేసే, ఆందోళనలను నిషేధించే అధికారం రాజ్యానికి కూడా ఇవ్వలేదు. రాజ్యానికే లేని ఆ అధికారం ఒక విద్యా సంస్థలో తాత్కాలికంగా అధికార పీఠాల మీద కూర్చున్నవాళ్లకు అసలే ఉండదు. ఇంకా విచిత్రం నినాదాలు ఇవ్వడాన్ని నిషేధిస్తున్నారట! నినాదం అంటే ఏమిటి, బిగ్గరగా మాట్లాడడం. భగత్‌సింగ్ అన్నట్టు "చెవిటివాళ్లకు వినిపించేలా చేయడం". మరి, మాట్లాడడాన్ని కూడా నిషేధిస్తున్నారా? ఇంత అమానవీయమైన, అనాగరికమైన నిషేధం విధించే అధికారం ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులకు ఎంత మాత్రమూ లేదు. అంతే కాదు, ఇది ఎంతటి నియంతలు కూడా అక్షరాల్లో పెట్టడానికి సాహసించని నిరంకుశమైన, హాస్యాస్పదమైన నిషేధం. సర్క్యులర్ ప్రస్తావించిన నాలుగో, ఐదో చర్యలు నిజానికి ఇప్పుడున్న చట్టాల ప్రకారమే నేరాలు. అవి ఎవరైనా చేస్తే చట్టప్రకారం దర్యాప్తు చేయవచ్చు, న్యాయస్థానం ముందుకు తీసుకుపోయి విచారణ జరిపించవచ్చు, శిక్షలు పడేలా వాదించవచ్చు. కాని, వాటిని నిషేధిస్తున్నాము అని ఒక సర్క్యులర్ జారీ చేసినంత మాత్రాన ఆ చర్యలు ఆగిపోవు. ఆగిపోతాయనుకోవడం భ్రమ. ఎంతటి శిక్షాభయం చూపినా కొన్ని పనులు జరపకుండా ఆపలేము. ఎందువల్లనంటే అటువంటి పనులు అయితే తక్షణ, తాత్కాలిక ఆవేశం మీదనైనా జరుగుతాయి, లేకపోతే పథకం ప్రకారమైనా జరుగుతాయి. తాత్కాలికావేశంలో అయితే ఆ సమయానికి శిక్షా భయం గుర్తు కూడా రాదు. ఉద్దేశపూర్వకంగా, ప్రణాళిక ప్రకారం చేసేవారికైతే శిక్ష గురించి తెలిసే పథకం రచిస్తారు గనుక వారిని కూడా శిక్షా భయం ఆపజాలదు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నూటా ఏడు సంవత్సరాల చరిత్రలో విద్యార్థి ఆందోళనలు, ప్రదర్శనలు, నినాదాలు లేకుండా ఉన్న కాలం అతి స్వల్పం. తెలంగాణ సమాజంలోని అనేక కీలక పరిణామాలకు ఉస్మానియా విశ్వవిద్యార్థుల చైతన్యమే కారణం. నిజాం ప్రభుత్వం, జె.ఎన్. చౌధురి సైనిక ప్రభుత్వం, కె.ఎ. వెల్లోడి పౌర ప్రభుత్వం, హైదారాబాద్ రాష్ట్రపు బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం, ఆ తర్వాత యాభై ఎనిమిదేళ్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు, తర్వాత పదేళ్ళ ప్రత్యేక తెలంగాణ తొలి ప్రభుత్వం %-% ఏ ఒక్క ప్రభుత్వాన్నీ ఉస్మానియా విద్యార్థులు నిలదీయకుండా లేరు. విద్యార్థుల బహిష్కరణ, రస్టికేషన్, విద్యాసంవత్సరం రద్దు, ఆంక్షలు, ముళ్లకంచెలు, గేట్లు మూసివేయడాలు చేసి, ఆ అపకీర్తి మూటకట్టుకున్న ప్రభుత్వాలున్నాయి గాని, ఇప్పటి సర్క్యులర్ లాంటి నిరంకుశ చర్యలు ప్రకటించడానికి ఎవరూ సాహసించలేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు తెలిసి చేసినా, తెలియక చేసినా, ప్రభుత్వ జోక్యంతో చేసినా, సొంతంగానే చేసినా, మొత్తానికి ఈ సర్క్యులర్ అత్యంత అనుచితమైన నిర్ణయం. ఇప్పటికైనా గౌరవప్రదంగా ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడం ఉస్మానియా ప్రతిష్ఠకూ, ప్రజాస్వామిక పునరుద్ధరణకూ, ఏడో హామీ అని కాంగ్రెస్ పార్టీ చేసిన ఎన్నికల వాగ్దానానికీ అత్యవసరం.

# బహుజన రాజ్యాధికార పథనిర్దేశకుడు

బహుజనుల సకల సమస్యల పరి ష్కారం లక్ష్యంగా మహోద్యమాన్ని నడిపిన యోధుడు కాన్షీరామ్. 'ఓట్ హమారా - రాజ్ తుమారా, నహీ చలేగా.. నహీ చలేగా' అనే డైనమేట్ వంటి నినాదంతో, జిస్‌కా జిన్‌కా సంఖ్య భారీ, ఉస్‌కి ఉత్‌ని భాగ్యధారి అనే నినాదంతో సమాజంలోని 85 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు రాజ్యాధికారం దక్కాలనే సిద్ధాంత భూమికలో ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన గొప్ప వ్యూహకర్త కాన్షీరామ్.

1934 మార్చి 15న పంజాబ్ రాష్ట్రం, రోపార్ జిల్లా ఖవాస్‌పూర్‌లో ఉన్న పీర్షివూర్ బంగ్లా గ్రామంలో ఒక చమార్ కుటుంబంలో కాన్షీరామ్ జన్మించారు. ఆయిదో సిక్కు గురు రాందాస్ చమార్‌లను సిక్కు మతంలోకి తీసుకువచ్చారు. వారిని రాందాసియాలు అనేవారు. కబీర్, రవిదాస్‌ల వంటి దళిత సాధువులతో ప్రభావితమైన ఖల్సా పంథ్, ఆర్యసమాజ్ ఉద్యమాల ప్రభావం చిన్ననాడే కాన్షీరామ్‌పై పడింది. పూణేలోని (ఈఆర్‌డిఎల్) ఎక్స్‌ప్లోజివ్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబరేటరీలో సైంటిస్ట్‌గా పనిచేస్తున్నప్పుడు అధికారులు బుద్ధ జయంతి, అంబేద్కర్ జయంతి సెలవులను రద్దు చేయడంపై దళిత ఉద్యోగులు నిరసన తెలుపడంతో, అందులో రాజస్థానీ షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తిని సస్పెండ్ చేయడంపై కాన్షీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్షీరామ్ ఆయన పక్షాన నిలిచి పోరాడారు. అది ఆయన దళిత ఉద్యోగుల ఉద్యమాన్ని నిర్మించేందుకు కారణమైంది. ఈ ఉద్యమం తీవ్రతరమై కాన్షీరామ్ ఏకంగా రక్షణ మంత్రి వై.బి.చవాన్‌ను కలిసి పరిస్థితి వివరించారు. చవాన్ మొత్తం ఉదంతంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించి సస్పెండయిన ఉద్యోగికి న్యాయం జరిగేలా చేశారు. దీనితో కాన్షీరామ్ దళిత ఉద్యోగులకు ఒక హీరోగా మారారు. ఈ సంఘటనే కాన్షీరామ్ జీవితాన్ని మార్చి వేసింది. తన జాతి జనుల కోసం పాటుపడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల్ని కొనసాగించాలని, ప్రస్తుత సామాజిక వ్యవస్థపై తిరుగుబాటు చేయక తప్పదని నిర్ణయించుకున్నారు.

1965 నుంచి 1971 వరకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాను బలోపేతం చేయడానికి రాత్రి పగలు అకుంఠిత దీక్షతో కృషి చేశాడు. ఆర్‌పీఐలో వచ్చిన విభేదాలతో ఆయన పార్టీ నుంచి బయటకు వచ్చి తన ఉద్యమాన్ని కొనసాగించారు. బోధించు, పోరాడు, సమీకరించు నినాదంతో 1978 డిసెంబర్ 6న 'వెనుకబడిన కులాల, మైనారిటీ ఉద్యోగుల సమాఖ్య' (బామ్‌సెఫ్) స్థాపించారు. తాము పుట్టిన కులంలోని అట్టడుగున ఉన్న తమ సోదరుల కోసం తాము కొంత పాటుపడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కృషితో వచ్చిన రిజర్వేషన్ల వల్ల లాభం పొందిన వారిని ఏకం చేశారు. బామ్‌సెఫ్ నిర్వహణకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం తీవ్రంగా శ్రమించాడు. 'పే బ్యాక్ టు ద సొసైటీ' అనే నినాదంతో రాజకీయేతర పునాదులను పటిష్ఠం చేయడానికి బామ్‌సెఫ్ పనిచేసింది. దోపిడీకి గురౌతున్న సమాజానికి విద్యావంతులైన ఉద్యోగులు మేధస్సు, డబ్బు, ప్రతిభ అందించాలని, బామ్‌సెఫ్ నిర్మాణానికి ఈ మూడే చోదక శక్తులని కాన్షీరామ్ ప్రకటించాడు. బామ్‌సెఫ్‌ను కాన్షీరామ్ నిజమైన అంబేద్కర్ మిషన్‌గా తీర్చిదిద్దాడు.

సామాజిక పరివర్తన ధ్యేయంగా 1981లో డిసెంబర్ 6న దళిత అణగారిన వర్గాల పోరాట సమితి (డీఎస్ 4) స్థాపించారు. ఉత్తర భారతదేశంలో ఒక సంచలనాత్మక సామాజిక విప్లవాన్ని సృష్టించారు. ఇందులో యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో చేరారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు 'సమానత్వం కోసం' సైకిల్ ర్యాలీ నిర్వహించిన కాన్షీరామ్ 1982లో హర్యానా, ఢిల్లీ, పంజాబ్, జమ్మూకాశ్మీర్ ఎన్నికల్లో సంస్థ పోటీ చేసింది. పోటీ చేసిన పార్టీలలో 4వ స్థానాన్ని సాధించింది. ఈ ఉత్సాహంతో కాన్షీరామ్ ఉత్తర భారతదేశమంతా పర్యటించి బహుజనులకు ఒక రాజకీయ పార్టీ అవసరాన్ని తెలియజేస్తూ సభలు నిర్వహించాడు. 1930లో డా. బి.ఆర్. అంబేద్కర్ తొలిసారిగా ఓటు హక్కు లభించాక "మీరు వెళ్ళి మీ ఇంటి గోడలపై రాయండి, ఈ దేశానికి మేము పాలకులం కాబోతున్నాం" అని పేర్కొన్నారు. ఈ నినాదాన్ని తీసుకుని. మేధావులతో చర్చించి కాన్షీరామ్ పార్టీ పేరు, ఎన్నికల గుర్తు గురించి చర్చించి, ఏప్రిల్ 14, 1984న బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారు. కాన్షీరామ్ ఏ కొత్త కార్యక్రమం మొదలుపెట్టినా అది అంబేద్కర్ పుట్టిన రోజున గానీ, మరణించిన రోజున గానీ చేస్తారు. ఎందుకంటే ఆ రెండు రోజులు బహుజనులకు ప్రధానమైనవని ఆయన భావించేవారు. పూలే ఉద్యమం నుండి బహుజన్ సమాజ్ పేరును, అంబేద్కర్ ఉద్యమం నుండి నీలిజెండా, ఏనుగు గుర్తును తీసుకున్నట్లుగా కాన్షీరామ్ ప్రకటించారు.

బహుజన సమాజ్ పార్టీని జాతీయ పార్టీగా తీర్చిదిద్దడంలో కాన్షీరామ్ నిరంతరం శ్రమించాడు. విజయం సాధించాడు. దేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి ఒక సామాన్య మహిళా, 'చమార్' స్త్రీని మూడుసార్లు ముఖ్యమంత్రిని చేసిన ఘనత పూర్తిగా కాన్షీరామ్‌దే. ఓట్ల రాజకీయాలను నోట్లు కలుషితం చేస్తూ కార్పొరేట్ రాజకీయాలు కొనసాగుతున్న తరుణంలో 'ఒక ఓటు ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్ళి వారిచ్చే డబ్బుతో ప్రచారం చేస్తూ ఉత్తరప్రదేశ్‌లో అధికారాన్ని సాధించి దేశ రాజకీయాలకు సరికొత్త విలువలు నేర్పిన మార్గదర్శకుడు కాన్షీరామ్. పదవులు ముఖ్యం కాదు బహుజన సమాజ్ నిర్మాణమే నా కర్తవ్యం అని భావించేవారు. 1994లో కోనేరు రంగారావు ఉపముఖ్యమంత్రి కాగలిగారంటే అందుకు కాన్షీరామ్ హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించిన శక్తి ప్రదర్శన ప్రధాన కారణం. 2003లో మెదక్ అసెంబ్లీ ఉపఎన్నికలలో బీఎస్పీ అభ్యర్థి పోటీ చేసినపుడు బహుజనులు ఏకమైతేనే ఈ నిచ్చనమెట్ల కుల వ్యవస్థను కూలదోయవచ్చని పిలుపునిచ్చారు.

దేశ రాజకీయాల్లో కాన్షీరామ్ ప్రవేశం గొప్ప సంచలనం. అంబేద్కర్ కలలు నిజం చేయడానికి ముందుకురికిన రాజనీతిజ్ఞుడు. అన్ని రాజకీయ పార్టీలు వారి వారి పార్టీ స్థాపకుల ఫోటోలను వేదిక మీద ప్రదర్శిస్తుంటే కాన్షీరామ్ మాత్రం జాతిని చైతన్య పరిచిన బుద్ధుడు, పూలే, నారాయణగురు, పెరియార్, అంబేద్కర్‌ల వంటి సామాజిక విప్లవకారుల చిత్రపటాలను బహిరంగ సభల్లో ప్రదర్శించేవారు.

ఈ దేశాన్ని పాలించడమే లక్ష్యంగా రాజ్యాధికారం వైపు వెళితేనే బహుజనులకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టంగా వివరించినవారు కాన్షీరామ్. ఆయన మరణించినా ఆయన ఆశయం మరణించలేదు.

## సకల విద్యాప్రదాయిని

భక్తి



సర్వశక్తిమయి అయిన జగదంబను వాక్కు, బుద్ధి, జ్ఞానాల స్వరూపిణిగా భావన చేస్తే... ఆ రూపమే సరస్వతీదేవి. ఆమెను ఆరాధించే గొప్ప పర్వదినం మాఘ శుద్ధ పంచమి. దీనినే 'శ్రీ పంచమి' అని కూడా అంటారు. సరస్వతీదేవిని 'జ్ఞానం దేహి స్మృతి దేహి విద్యాం విద్యాధి దేవతే ప్రతిష్ఠాం, కవితాం దేహి శక్తిం శిష్య ప్రబోధితాకామ్' అని 'బ్రహ్మవైవర్త పురాణం' వర్ణించింది. "విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి. విద్యను, ప్రతిష్టను, కవితాశక్తిని ఆమె అనుగ్రహిస్తుంది. శిష్యులను జ్ఞానవంతులుగా చేసే శక్తిని సమకూరుస్తుంది" అని భావం.

**ప్రాణశక్తి, జ్ఞాన శక్తి...**

ప్రతిభ, మేధ, శ్రద్ధ, స్ఫురణ, సాహిత్య సంగీతాది కళా నైపుణ్యాలు సరస్వతీ గుణాలు. పూర్వం గురువులు 'సరస్వతీ నమస్తుభ్యం' అంటూ ప్రార్థన చేయించిన తరువాత విద్యార్థులకు బోధన ప్రారంభించేవారు. అక్షరాభ్యాసానికి ముందు సరస్వతిని పూజించి, పలక మీద బలపంతో శివ పంచాక్షరిని రాయించే ఆనవాయితీ ఉంది. బ్రహ్మదేవుడు సరస్వతిని ఆరాధించి, జ్ఞానాన్ని పొంది... సృష్టిని ఆరంభించాడని పురాణాలు చెబుతున్నాయి. వాణి, భారతి, వీణాపాణి, విద్యావాచస్పతి, వాగ్దేవి, బుద్ధిధాత్రి, ప్రజ్ఞ... ఇలా ఆమెకు సహస్రాధికంగా పేర్లు ఉన్నాయి. లౌకికమైన విద్యలకు, పారమార్థికమైన బ్రహ్మవిద్యకు అధినేత్రి సరస్వతి. భ్రమ, బుద్ధిమాంద్యం, మతిమరపు, వాక్కులో లోపాలు తదితరాలను సమూలంగా నశింపజేస్తుంది కాబట్టి 'నిశ్శేష జాడ్యాపహా' అని సరస్వతీదేవిని వర్ణించారు. వేదాల్లో సరస్వతీ సూక్తాలు ఉన్నాయి. ప్రాణ శక్తిగా, జ్ఞానశక్తిగా పూర్వులు సరస్వతిని ఆరాధించారు. 'యా బ్రహ్మాచ్యుత శంకరః ప్రభృతిభిః దేవైః సదా పూజితా..' సరస్వతీ దేవిని సర్వ దేవతలూ పూజిస్తారు.

**నాటి వ్యాసపురి... నేటి బాసర**

పురాణ గ్రంథాల ప్రకారం... వాల్మీకి మహర్షి... సరస్వతిని ఉపాసించి రామాయణ మహా కావ్య రచన చేశాడు. ఆ బాటలోనే వ్యాస మునీంద్రుడు కూడా నడచి వేదవిభజన చేశాడు. పురాణాలను ఆవిష్కరించి, మహా భారత, భాగవత, బ్రహ్మసూత్రాది రచనలు చేసి... భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ఆచార్యుడు అయ్యాడు. సరస్వతీ దేవిని సాక్షాత్కరించుకున్న వ్యాసుడు ఆ తల్లి ఆజ్ఞపై పరమ పావన గోదావరీ తీరంలోని వాసర క్షేత్రంలో ఆమెను సైకత మూర్తిగా ప్రతిష్ఠించాడు. ఆ రోజు మాఘ శుద్ధ పంచమి అనీ 'దేవీ భాగవతం' తదితర గ్రంథాలు పేర్కొంటున్నాయి వ్యాసపురిగా ప్రసిద్ధి చెందిన ఆ క్షేత్రం అనంతర కాలంలో 'బాసర'గా ప్రాచుర్యం పొందింది. సరస్వతీ కృపతోనే అపారమైన తత్త్వ విజ్ఞానాన్ని పొందానని చెప్పిన ఆది శంకరులు శృంగేరిలో శారదామాతను ప్రతిష్ఠించి, ఆరాధించారు. యాజ్ఞవల్క్యుడు గురు శాపం కారణంగా అభ్యసించిన విద్యలన్నిటినీ కోల్పోయాడు. సూర్యుడి సూచనల మేరకు సరస్వతిని ఉపాసించి ఆమె కరుణను పొందాడు. మళ్ళీ విద్వాంసుడయ్యాడు.

మాఘ శుద్ధ పంచమి రోజున జన్మించిన సరస్వతీ దేవి తెలుపు వర్ణంలో వెలుగులీనుతూ ఉంటుంది. ఆమెకు ఇష్టమైన రంగు తెలుపు. తెల్లని పద్మం ఆమె పీఠం. హంస ఆమె వాహనం. తెల్లని పుష్పాలు ఆమెకు ఇష్టం. తెల్ల రంగు వస్త్రాలతో ఆమెను అలంకరించి, పూజించి, తెల్లని పాయసాన్ని నివేదిస్తే అనుగ్రహిస్తుందని పెద్దలు చెప్పారు. పుస్తక ధారిణి అయిన సరస్వతిని పుస్తక రూపంలోనూ పూజించవచ్చు. గాయత్రిగా, సావిత్రిగా, పరాశక్తిగా శ్రుతులు పేర్కొన్న సరస్వతిని శ్రీపంచమినాడు భక్తితో అర్చిస్తే సర్వ శుభాలు చేకూరుతానేది పెద్దల మాట.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 హైదరాబాద్ శుక్రవారం 28 మార్చి 2025

## పిల్లలు పాలు కక్కేస్తూ ఉంటే



6 నెలల లోపు పిల్లలకు పాలు, పెరుగు లాంటి వాంతులు కావడం సహజం. ఈ లక్షణాన్ని 'గ్యాస్ట్రో ఈసోఫిగల్ రిఫ్లక్స్' అంటారు. అన్నవాహికకు, జీర్ణాశయానికి మధ్య ఉండే కండరం వదులుగా ఉండడం మూలంగా పాలు కొంత మేరకు బయటకు వచ్చేస్తూ ఉంటాయి. ఆరు నెలల వయసు వరకూ పిల్లల్లో ఈ వ్యవస్థ పూర్తిగా ఎదిగి ఉండదు. కాబట్టి ఇలా పాలు కక్కుకోవడం సహజం. కొంతమంది పిల్లల్లో ఈ సమస్య ఏడాది వరకూ కొనసాగవచ్చు. అయితే ఈ పరిస్థితి ప్రమాదకరమా? కాదా? అని తెలుసుకోవడానికి పిల్లల బరువును గమనించాలి. బిడ్డ బరువు తగ్గకుండా వారానికి 150 గ్రాముల చొప్పున క్రమేపీ బరువు పెరుగుతూ ఉంటే, పాలు వాంతి చేసుకుంటున్నా కంగారు పడవలసిన అవసరం లేదు. అయితే కొందరు తల్లులు బిడ్డ ఏడ్చిన ప్రతిసారీ పాలు పట్టించేస్తూ ఉంటారు.

ఇలా అవసరానికి మించి పాలు పట్టించినా ఇలా జరిగే అవకాశం ఉంటుంది. అలాగే సీసా పాలు పట్టించే పిల్లల్లో కూడా ఇలా జరుగుతుంది. కాబట్టి కారణం గమనించాలి. అలాగే పాలు తాగించిన వెంటనే బిడ్డను పడుకోబెట్టకుండా, 10 నిమిషాల పాటు భుజం మీద పడుకోబెట్టుకుని, త్రేన్పు వచ్చేవరకూ వెన్ను తట్టాలి. ఇలా చేసినా పిల్లలు పాలు కక్కేసుకోకుండా ఉంటారు.

# కాల్‌నాగుల కాటు పడొద్దంటే..



ట్రూకాలర్ లాంటి యాప్స్‌తో అలెర్ట్‌గా ఉన్నా.. అన్‌నోన్ నంబర్లు ఎత్తొద్దని వ్రతం పూనినా.. తెలియని ఫోన్ నంబర్లను బ్లాక్ చేస్తున్నా.. 'కాల్'నాగులకు కళ్లెం పడటం లేదు. ఎంత అవాయిడ్ చేసినా కొత్త నంబర్ల నుంచి కాల్స్ పరంపర కొనసాగుతూనే ఉంటున్నది. పొరపాటున ఎత్తామా.. పోలీసులమనీ, బ్యాంకు అధికారులమనీ నమ్మబలికి కాటు వేస్తున్నారు. టెలికామ్ సంస్థ ప్రతినిధులమని చెప్పి సిమ్‌కార్డు రద్దు చేస్తున్నామనీ మోసానికి తెగబడుతున్నారు. చాలావరకు ఇలాంటి కాల్స్ ఎక్కువగా విదేశాల నుంచే వస్తుంటాయి. వారి మాటలను నమ్మిన వాళ్లను నట్టేట ముంచడమే ఫేక్‌కాలర్స్ లక్ష్యం. వినియోగదారులను ఒత్తిడిలోకి నెట్టి.. వ్యక్తిగత వివరాలను సేకరించి, ఆర్థిక మోసాలకు పాల్పడటం వారికి వైకుంఠపాళి ఆడినంత ఈజీ! ఈ ఉచ్చులో పడకుండా ఉండాలంటే ఇలా చేయండి..

**స్మార్ట్‌ఫోన్**

మెయింటేన్ చేస్తే చాలదు.. స్మార్ట్‌గా ఆలోచించాలి కూడా! మనం తెలియని వ్యక్తికి ఫోన్ చేసి ఎప్పుడైనా మీ ఖాతా వివరాలు చెప్పమని అడుగుతామా! అడగం కదా!! కానీ, మనకు ఎవరైనా ఫోన్ చేసి అవే వివరాలు అడిగితే సందేహించకపోతే తప్పు మీదే అవుతుంది కదా!! అంతెందుకు ఏదైనా నేరం జరిగితే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాకే యాక్షన్‌లోకి దిగుతారు. అంతేకానీ, ఫోన్ చేసి 'మీ పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామనీ, క్రైమ్ చేశారనీ' చెప్పరు. అలా ఎవరైనా బెదిరిస్తే.. అది ముమ్మాటికీ ఫేక్ కాల్ అని నిర్ధారణకు రావాలి. వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలి. అక్కడితో ఆగిపోకుండా.. పోలీసులకు సమాచారం అందించాలి.

**ఎలా జాగ్రత్తపడాలి?**

గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది అనుకుందాం! ఆ ఫోన్ చేసింది ఫేక్‌రాయుడు అయితే.. ఆ వ్యక్తి మాటల్లో అర్జెంట్.. క్రిటికల్ అనే పదాలు ఎక్కువగా వినిపిస్తాయి. మిమ్మల్ని ఒత్తిడికి గురి చేసి.. మీరు వాళ్ల ట్రాప్‌లో పడ్డారని అనిపించగానే డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెడతారు. మీరు మళ్లీ ఆలోచనలో పడుతున్నారన్న అనుమానం రాగానే హద్దు మీరి మాట్లాడుతుంటారు. బెదిరింపులకు పాల్పడతారు. ఇవన్నీ గమనించి వాళ్లు నకిలీ అని అంచనాకు రావొచ్చు. వీరిని జాగ్రత్తగా డీల్ చేయాలి. వ్యక్తిగత వివరాలను అడిగితే స్పందించొద్దు. ఓటీపీ అడిగితే చెప్పొద్దు. ఆధార్ వివరాలు అస్సలు ఇవ్వొద్దు. ఈ విషయాలు మీరు పాటించడం మాత్రమే కాదు.. మీ ఇంట్లో ఫోన్ వాడుతున్న పెద్దలకూ చెప్పండి. ఈ రకమైన మోసాల పట్ల అవగాహన కల్పించండి. ఈ తరహా కాల్స్ నంబర్లను ట్రాకింగ్ యాప్‌లతో బ్లాక్ చేయండి. అవసరమైతే 1930కి ఫిర్యాదు చేయండి. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయండి.

**వీటి సాయం తీసుకోండి**

నకిలీ ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ప్రత్యేకమైన వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. సైబర్ నిపుణుల సిఫారసుల ప్రకారం ఈ వేదికలు ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

సంచార్ సాథి : https://sancharsaathi.gov.in/sfc/

నకిలీ ఫోన్ నంబర్లు, సందేశాలు, ఇతర టెలికాం మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది.

సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ (MHA): https://cybercrime.gov.in/

ఏవైనా ఫోన్ నెంబర్లు, ఈమెయిల్స్ ఫేక్ అనిపిస్తే.. ఆ మోసాలపై ఫిర్యాదు చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్ సాయపడుతుంది.

స్పామ్ కాల్స్ నివారణ (TRAI): https://trai.gov.in/

వ్యాపార సంబంధిత అనవసర కాల్స్, సందేశాల్ని నివారించేందుకు ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు.

రిపోర్ట్ ఇంటర్నేషనల్ ఫేక్ కాల్స్ (RICWIN): https://sancharsaathi.gov. in/InternationalCall/

భారత నంబర్‌తో వస్తున్న అంతర్జాతీయ ఫేక్‌కాల్స్ గురించి సమాచారాన్ని అందించవచ్చు.

సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన కోసం.. రిపోర్ట్ చేసేందుకు %https://www.endnow foundation.org/how-to-report-on-social-media%/ సైట్‌ని చూడొచ్చు.

**నకిలీ కాల్స్ గుర్తించడం ఎలా?**

ఎన్నడూ చూడని నంబర్ అనిపిస్తే అనుమానించాలి. ఫోన్ నంబర్‌లో 10 అంకెలు లేకపోయినా, నంబర్‌కు ముందు o91 కనిపించకపోయినా.. అది ఫేక్ కాల్ అయి ఉండొచ్చు.

మాటల్లో మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటే.. వాళ్లు సైబర్ మోసగాళ్లని అనుమానించండి. 'బ్యాంకు అకౌంట్ బ్లాక్ చేస్తామనీ, అరెస్ట్ వారెంట్ ఇష్యూ చేస్తామనీ' అన్నారంటే ఫేక్‌గాళ్లని డిసైడ్ అవ్వండి.

ట్రాప్‌లో మిమ్మల్ని ఇరికించామని ఓ అంచనాకు వచ్చాక.. తక్షణమే డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తారు. లింకులు పంపడం లేదా ఆన్‌లైన్ పేమెంట్స్ కోసం ఒత్తిడి చేస్తారు. అప్పుడైనా అలెర్ట్ కావాల్సిందే!

స్పష్టత లేని సమాచారంతో మీ ముందుకు వస్తారు. వాళ్లు మాట్లాడే భాషకూ, చెప్పిన ప్రొఫెషన్‌కూ పొంతన ఉండదు. కొన్నిసార్లు వాళ్ల మాటల్లో తప్పులు దొర్లుతాయి. అలాంటప్పుడైనా ఆ కాల్ చేసింది మోసగాడు (ఫ్రాడ్‌స్టర్) అని అప్రమత్తం కావాలి.






# లాంగ్ గౌన్లు..క్రాప్ టాప్‌లు!





ప్రపంచం కుగ్రామం అయింది.. ఫ్యాషన్ అంతా ఒక్కటైపోయింది.. అందుకే మనదగ్గర వెస్ట్రన్ వేర్ సర్వసాధారణమైపోయింది.. ఇండోవెస్ట్రన్ ?స్టైల్‌లో ఉండే లాంగ్ గౌన్లు.. కాస్త మోడ్రన్ టచ్‌తో ఉండే లెహంగా, క్రాప్ టాప్‌లు.. ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలుతున్నాయి.. పెళ్ళిళ్ళు, పేరంటాలకు ఇవే సెంటరాఫ్ ఎట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి..

ఇక్కత్ ఎక్కడున్నా మిమ్మల్ని సెంటరాఫ్ ఎట్రాక్షన్ చేస్తుంది. నల్లని సిల్క్ ఇక్కత్‌ని లాంగ్ గౌన్‌గా కుట్టాం. దీనికి వచ్చిన పెద్ద బార్డర్ హైలైట్‌గా కనిపిస్తున్నది. ఇక పైన ఆరెంజ్ కలర్ ప్యూర్ సిల్క్‌ని జతచేసి దానికి పోట్లీ బటన్స్ ఇచ్చాం. స్లీవ్స్ మీద సీక్వెన్స్, జర్దోసీ వర్క్‌తో నింపేశాం.

ఆకుపచ్చ సిల్క్ క్రాప్ టాప్ ఇది. దీని మీద గోటా పట్టీ, జర్దోసీ వర్క్‌తో నింపేశాం. దీనికి కూడా కోల్డ్ షోల్డర్ అద్దినట్లు ఉంది. ఇక పీచ్ కలర్ ప్యూర్ సిల్క్ లెహంగా మీద ఫుల్‌గా రాజస్థానీ ?స్టైల్‌లో గోటా పట్టీ వర్క్ చేయించాం. పిస్తా గ్రీన్ కలర్ బార్డర్‌ని జత చేసి దాని మీద గోల్డెన్ లేస్ కుట్టడంతో లెహంగా లుక్కే మారిపోయింది.

నీలాకాశంలో మెరిసే తారకలా కనిపించాలంటే ఈ డ్రెస్ వేయాల్సిందే! లైట్ బ్లూ నెట్ ఫ్యాబ్రిక్‌ని లాంగ్ గౌన్‌గా డిజైన్ చేశాం. వెస్ట్రన్ స్టైల్‌లో ఉండేలా ఎక్కువ గేర్‌తో దీన్ని కుట్టాం. నెక్ దగ్గర సీక్వెన్స్, చిప్స్‌తో హెవీగా వర్క్ చేశాం. 3/4 స్లీవ్స్‌తో గౌన్ లుక్కే మారిపోయింది.

ఎండలో వెన్నెల్లా కనిపించేందుకు తెల్లని లాంగ్ గౌన్ పర్‌ఫెక్ట్ ఛాయిస్. తెల్లని ఆర్గంజా మీద ఎర్రని పూల మాదిరి ఆప్లిక్ వర్క్ చేశాం.

డ్రెస్ మొత్తం ఇదే వర్క్ వస్తుంది. బాక్స్ ప్లీట్స్ పెట్టి పైన ఎర్రని లైక్రా ఫ్యాబ్రిక్ అటాచ్ చేశాం. దీనికి హాల్టర్ నెక్ హైలైట్‌గా నిలిచింది.

డార్క్ బ్లూ కలర్ వెల్వెట్‌తో లెహంగా కుట్టాం. దాని మీద మొత్తం జరీ వర్క్‌తో నింపేశాం. గోల్డెన్ జరీ వచ్చిన లేస్‌ని బార్డర్‌గా జతచేశాం. ఇక క్రాప్‌టాప్‌కి పింక్ కలర్ ప్యూర్ సిల్క్ ఎంచుకున్నాం. దీని మీద కుందన్స్, జర్దోసీ, ముత్యాలతో హెవీగా వర్క్ చేశాం. కోల్డ్ షోల్డర్, ఫుల్‌స్లీవ్స్‌తో రాజకుమారిని తలపింపొచ్చు. స్లీవ్స్ మీద గ్లాస్ ట్యూబ్స్‌తో వర్క్ చేశాం.



# తల్లులు ఊబకాయులైతే..


ఊబకాయంతో ఉండే తల్లులకు పుట్టే పిల్లల్లో రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుందని ఇటీవల చేసిన ఒక స్టడీలో వెల్లడైంది. అదే సమయంలో లావుగా లేని అమ్మలకు పుట్టిన బిడ్డల్లో మాత్రం ఈ లోపం కనిపించడంలేదని అధ్యయనకారులు పేర్కొన్నారు. తల్లి కావడానికి ముందర ఆడవాళ్లు భారీకాయంతో ఉంటే దాని ప్రభావం వాళ్లకి పుట్టే బిడ్డల్లో కనిపిస్తుందట. గుండెజబ్బులు, ఆస్తమా వంటి జబ్బుల బారిన పడే అవకాశం ఉందని ఈ స్టడీని నిర్వహించిన కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఇహెమ్ మెసాద్ తెలిపారు.

ఈ స్టడీలో ప్రధానంగా ఊబకాయులైన తల్లులకు పుట్టిన పిల్లల్లో రోగనిరోధకశక్తిపై, వారికి వచ్చే జబ్బులపై రీసెర్చ్ చేశారు. ఈ స్టడీ అమెరికాలోని 39 మంది తల్లులపై చేశారు. లావుగా ఉన్న తల్లులకు, సన్నగా ఉన్న తల్లులకు పుట్టిన పిల్లల బొడ్డుతాడు నుంచి కణాలు తీసి పరీక్షించారు. అందులో ఊబకాయులైన తల్లులకు పుట్టిన బిడ్డలు బాక్టీరియల్ యాంటిజన్స్‌కు సరిగా స్పందించడం లేదు. కానీ సన్నగా ఉన్న తల్లులకు పుట్టిన బిడ్డల్లో బాక్టీరియల్ యాంటిజెన్స్‌కు స్పందన బాగా ఉండడాన్ని గుర్తించారు. ఊబకాయంతో ఉన్న తల్లులకు పుట్టిన పిల్లల్లో మనిషి రోగనిరోధక వ్యవస్థలో ముఖ్యమైన సిడి4టి కౌంట్ తగ్గడం గమనించారు. ఆస్తమా, ఇతర రకాల ఎలర్జీల నివారణలో ముఖ్యపాత్ర వహించే రోగనిరోధక కణాల సంఖ్య ఊబకాయమున్న తల్లులకు పుట్టిన పిల్లల బొడ్డుతాడులో తక్కువగా ఉండడాన్ని కూడా ఈ అధ్యయనంలో గుర్తించారు.

## ఒత్తిడిని అధిగమించేందుకు
# మార్గాలున్నాయ్

ఈ రోజులలో ఒత్తిడికి గురికాకుండా ఎవరైనా ఉన్నారా అంటే... లేరనే చెప్పాలి. కాలంతోపాటు పరిగెత్తే క్రమంలో ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడిని జయించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఒత్తిడిని అధిగమించడంపై పుస్తకాలు, టీవీలలో ప్రసారాలు, పత్రికలలో ప్రత్యేక కథనాలు కూడా వస్తుంటాయి. కౌన్సెలింగ్ తరగతులు కూడా కొందరు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా యోగా సెంటర్లు స్ట్రెస్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇంటర్నేషనల్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన ఒత్తిడి నుంచి అధిగమించడానికి ఏమేమి చేయాలన్నదానిపై కొన్ని సూచనలు ఇస్తోంది.ఒత్తిడి ఎవరెవరిలో ఉంటుంది? వ్యవసాయదారులు పంటలు పండకపోతే, తెచ్చిన రుణం తీరకపోతే, చేతికొచ్చిన పంట ఎండిపోతే, తుపానుకు తుడిచి పెట్టుకుపోతే, తగిన ధర రాకపోతే ఒత్తిడికి గురవుతారు. 40 నుంచి 50 శాతం మంది రైతులలో ఒత్తిడి ఉంటుందని అంచనా. గృహిణులు కూడా ఒత్తిడికి గురవుతారట. ఉదయం నిద్ర లేచినప్పటినుంచి వారు చేసే పని అంతా కూడా ఒత్తిడితోనే ఉంటుంది. ఉద్యోగాలకు వెళ్ళేవారయితే పిల్లలను పాఠశాలలకు వెళ్ళేందుకు సిద్ధం చేయడం ఒక ఎత్తయితే, వారు ఉద్యోగానికి సమయానికి చేరుకోవడం కూడా మరొక ఎత్తు. గృహిణులలో 40 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించి 20 నుంచి 30 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. రాజకీయనాయకులలో సుమారు 50 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. రాజకీయ నాయకులు పదవుల కోసం. ఎన్నికలలో గెలుపుకోసం. మంత్రి పదవులకోసం వంటి స్వీయపనుల కోసం ఒక ఒత్తిడి అయితే. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేక ఇబ్బందులు పడుతూ ఒత్తిడి గురవడం ఇంకొకటి. పోలీసులలో 60 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. సొంత వ్యాపారాలు చేసే వారికి మరింతగా ఒత్తిడి ఉంటుంది. దాదాపు 70 శాతంమంది ఒత్తిడికి గురవుతారట. పోటీని తట్టుకుని వ్యాపారం చేయడంలో, లాభాలను ఆర్జించడంలో, తెచ్చిన రుణాలను తీర్చక ఇబ్బంది పడుతున్న సమయంలో ఒత్తిడికి గురవుతారట. ఎగ్జిక్యూటివ్‌లు తమకు ఇచ్చిన లక్ష్యాలను నెరవేర్చలేక ఒత్తిడికి గురవుతుంటారు. విద్యార్థులు కూడా పోటీపరీక్షలలో పాల్గొనేందుకు, రెగ్యులర్ పరీక్షలలో బెస్ట్ ర్యాంక్ తెచ్చుకునేందుకు ఇలా పలు రకాల ఒత్తిడిలు వారిపై కూడా ఉంటాయి. శ్వాసకోస వ్యాధులు, అజీర్ణవ్యాధులు, కడుపునొప్పి, చర్మవ్యాధులు, బ్లడ్ ప్రెషర్, మధుమేహం, నిద్రపట్టకపోవడం, గుండెల్లో దడ, మైగ్రేన ఇలాంటి కొన్ని వ్యాధుల కారణంగా కూడా ఒత్తిడి ఉంటుంది. అలసట, అనారోగ్యసమస్యలు, సంసారం సరిగా సాగనప్పుడు, ఈర్ష్యా ద్వేషాలు ఉన్నపుడు, భయం అవహించి ఉండడం, విపరీతమైన భ్రాంతితో ఉండడం ఇలా ఎన్నో ఎన్నెన్నో... ఒత్తిడినుంచి అధిగమించేందుకు... విశ్రాంతి తీసుకోవాలి. ఎంత సమయం పాటు విశ్రాంతి తీసుకోవాలన్నదానిపై కొలమానం ఏదీ లేదు. మనస్సు ఆహ్లాదకరంగా ఉందనిపించేంత వరకు విశ్రాంతి తీసుకోవచ్చు. యోగా చేయవచ్చు, ప్రకృతి సుందర ప్రదేశాలు, దేవాలయాలను దర్శించవచ్చు. పర్యటనలకు వెళ్ళవచ్చు. ముఖ్యంగా ఒత్తిడిని జయించేందుకు ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యం. ఒత్తిడీ ఒక మేలే.. నిజంగా ఒత్తిడీ ఒకమేలేనని చెబుతారు. ఒత్తిడి నుంచి ఉత్తేజితులవ్వాలి. ముఖ్యంగా చదువుకునే విద్యార్థి నుంచి దేశాధినేత వరకు అందరిలోనూ ఒత్తిడి ఉంటోంది. ముఖ్యంగా మేనేజ్‌మెంట్ చేసే వాళ్ళకు ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఒత్తిడి అనేది లేకపోతే కొందరు బద్ధకస్తులు అవుతారు. పనిని తొందరగా చేయాలని అనిపించడమే ఒత్తిడి.

ఏం చేయాలి? ..ఇప్పుడు ఎంత పని చేయగలమో అంతే చేయాలి. రేపటి గురించి తరువాత ఆలోచన చేయాలి. సమస్యలను ఎదుర్కొనడానికి సిద్ధపడాలి. కష్టంవస్తే కుంగి పోకూడదు. ఖాళీగా ఉన్న సమయంలో ఒత్తిడిని అధిగమించేందుకు ప్రయత్నాలు చేయాలి. పుస్తక పఠనం ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుంది.



# బాలికలను వేధించిన గూండాలు.. నిలదీసిన వారి తండ్రి హత్య


**న్యూఢిల్లీ-నవభూమి:** కొందరు గూండాలు బాలికల వెంటపడి వేధిస్తున్నారు. ఈ విషయం తెలిసిన అమ్మాయిల తండ్రి వారిని నిలదీశాడు. దీంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఆ గూండాలు బాలికల తండ్రిని హత్య చేశారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 53 ఏళ్ల నరేష్ వాల్డే తన వృద్ధ తల్లి, ముగ్గురు కుమార్తెలతో కలిసి ఇమామ్‌వాడ ప్రాంతంలో నివసిస్తున్నాడు. కొందరు గూండాలు అతడి కుమార్తెల వెంటపడి వేధిస్తున్నారు. ఈ విషయం





తెలిసిన నరేష్ ఆ వ్యక్తులను నిలదీశాడు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో నరేష్‌ను చంపుతామని ఆ గూండాలు హెచ్చరించారు.కాగా, మార్చి 26న తన పనిలో బిజీగా ఉన్న నరేష్‌కు గుర్తు తెలియని నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. జాట్ తారోడి ప్రాంతానికి రావాలని అతడికి చెప్పారు. దీంతో నరేష్ తన బైక్‌పై అక్కడకు వెళ్లాడు. పదునైన ఆయుధాలతో వేచి ఉన్న ఆ గూండాలు అతడిపై దాడి చేశారు. కత్తితో పొడిచి హత్య చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు.మరోవైపు నరేష్ హత్య విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# డ్రైవ్ చేయాల్సిన అవసరం లేని స్కూటర్ వచ్చేసిందోచ్



**న్యూఢిల్లీ-నవభూమి:** కాలం మారుతోంది. అందుకు తగ్గట్లుగా కొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వచ్చేస్తున్నాయి. ఇందులో కొన్ని అద్భుతం అనే మాటను మించేలా ఉండే ఆవిష్కరణలు ఇటీవల కాలంలో వస్తున్నాయి. ఇప్పుడుచెప్పే డ్రైవర్ లెస్ స్కూటర్ ఆ కోవకు చెందిందే. స్కూటర్ అన్నంతనే బ్యాలెన్సు చేసుకోవటం.. డ్రైవ్ చేయటం అంత సులువైనది కాదు. కేర్ ఫుల్ గా ఉండాలి. లేదంటే ప్రమాదానికి గురి కావటం ఖాయం. కానీ.. చైనీస్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం షియోమీ మాత్రం అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది.ఈ సంస్థ తీసుకొచ్చిన ఎలక్ట్రిక్ స్కూటర్ ఎవరి సాయం అవసరం లేకుండా నోటిమాటతో నడిపేయొచ్చు. తనకు తానుగానే ముందుకు వెళుతుంది. పూర్తి ఆటోమేటిక్ అయిన ఈ స్కూటర్ ను నోటి మాటతో కమాండ్లు ఇవ్వొచ్చు. సాధారణ రోడ్డు మీదనే కాదు.. మెట్ల మీదా ముందుకు వెళ్లటం.. అవసరానికి తగ్గట్లే వెనక్కి వెళుతుంది. అంతేకాదు.. ఏ మాత్రం డ్రైవింగ్ రానోళ్లు సైతం ఈ స్కూటర్ మీద ఇట్టే రైడ్ చేసేయొచ్చు.అంతేనా.. ఇంకేమైనా ఉన్నాయా? అంటే ఉన్నాయనే చెప్పాలి. స్కూటర్ మీద జర్నీ పూర్తి అయిన తర్వాత తనను తాను పార్కు చేసుకుంటుందా? స్టాండ్ వేసుకుంటుందా? అంటే.. అన్నింటికి ఎస్ అన్న మాటే తప్పించి.. నో అన్న మాటకు తావివ్వకుండా దీన్ని రూపొందించారు. అంతేకాదు.. స్కూటర్ స్టాండ్ వేసి లేకున్నా.. కింద పడకుండా బ్యాలెన్సు దీని సొంతం. వాయిస్ కమాండ్ తో కంట్రోల్ చేసే ఈ స్కూటర్ రానున్న రోజుల్లో మనిసి జీవితాన్ని పూర్తిగా మార్చేస్తుందని చెప్పాలి. ఇన్ని చెబుతున్నారు.. మరి.. ప్రూఫ్ ఏమిటి? అని మీరు అడగొచ్చు. వీడియోకు చెందిన లింక్ ను క్లిక్ చేస్తే.. మీ నోటి నుంచి వరుస పెట్టి వావ్ అనే మాటల్ని వచ్చేలా చేస్తుంది అ అద్భుతాల స్కూటర్.

# పార్టీ విప్‌ను ధిక్కరించిన టీఎంసీ ఎమ్మెల్యేలు.. చర్యల కోసం జాబితా సిద్ధం



**కోల్‌కతా-నవభూమి:** పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణ మూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎమ్మెల్యేల్లో సగం మంది పార్టీ విప్‌ను ధిక్కరించారు. ఈ నేపథ్యంలో వారిపై చర్యలకు అంతర్గత క్రమశిక్షణా కమిటీ సన్నద్ధమైంది. దీని కోసం ఎమ్మెల్యేల జాబితాను సిద్ధం చేసింది. సీఎం మమతా బెనర్జీ యూకే పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత తదుపరి నిర్ణయం తీసుకోనున్నది. రెండో దశ బడ్జెట్ సమావేశాల చివరి రెండు రోజులైన మార్చి 19, 20 తేదీల్లో వంద శాతం హాజరు కావాలని పార్టీ శాసనసభ్యులకు టీఎంసీ విప్ జారీ చేసింది.కాగా, మార్చి 19న దాదాపు వంద శాతం మంది టీఎంసీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. అయితే మార్చి 20న 50 మందికి పైగా పార్టీ శాసనసభ్యులు పార్టీ విప్‌ను పట్టించుకోలేదు. అసెంబ్లీ సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో టీఎంసీ అధిష్టానం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నది. అసెంబ్లీ సమావేశానికి హాజరుకాని ఎమ్మెల్యేలు న్యాయమైన కారణాలతో ముందస్తుగా సమాచారం ఇచ్చారా లేదా అన్నది స్పీకర్ కార్యాలయం నుంచి సమాచారం సేకరించింది.మరోవైపు విప్‌ను విస్మరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని 50 మందికి పైగా ఎమ్మెల్యేల్లో ఇద్దరు మంత్రులతో సహా పది మంది సభ్యులు మాత్రమే ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో మిగతా ఎమ్మెల్యేలపై చర్యల కోసం జాబితాను టీఎంసీ అంతర్గత క్రమశిక్షణా కమిటీ సిద్ధం చేసింది. యూకే పర్యటన నుంచి సీఎం మమతా బెనర్జీ తిరిగి వచ్చాక దీనిపై తుది నిర్ణయం తీసుకో నున్నది. అయితే విప్ ధిక్కరించిన ఎమ్మెల్యేలను మందలించి వదిలేస్తారా లేక వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారా అన్నది స్పష్టం కాలేదు.

# పాముతో కాటు వేయించి.. భార్యను హత్య చేసేందుకు పోలీస్ యత్నం



**లక్నో-నవభూమి:** పాముతో కాటు వేయించి భార్యను హత్య చేసేందుకు పోలీస్ కానిస్టేబుల్ ప్రయత్నించాడు. అయితే పాము కాటు నుంచి ఆ మహిళ ప్రాణాలతో బయటపడింది. దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పట్టించుకోకపోవడంతో పోలీస్ ఉన్నతాధికారులను ఆశ్రయించింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. అనూజ్ పాల్, అన్షికకు నాలుగేళ్ల కిందట పరిచయం ఏర్పడింది. పెళ్లికి నిరాకరించడంతో తనపై అత్యాచారం చేసినట్లు తొలుత పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నుంచి తప్పించుకునేందుకు అన్షికను గుడిలో పెళ్లి చేసుకున్నాడు. ఆ సమయంలో ఉద్యోగం లేకపోవడంతో భార్యను సోదరి ఇంట్లో ఉంచాడు.కాగా, కొన్నేళ్ల తర్వాత అనూజ్ పాల్‌కు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అయితే అన్షికను భార్యను స్వీకరించేందుకు నిరాకరించాడు. దీంతో ఆమె మళ్లీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో రాజీ కుదరడంతో అన్షికను తన ఇంటికి తీసుకొచ్చాడు.మరోవైపు భర్త అనూజ్ నాటి నుంచి తనను వేధిస్తున్నట్లు భార్య అన్షిక ఆరోపించింది. ఫిబ్రవరి 19న పాములు పట్టేవారిని సంప్రదించి పాముతో తనను కాటు వేయించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను చనిపోయినట్లు భావించి ఇంటి నుంచి వెళ్లిపోయాడని చెప్పింది. అయితే స్పృహలోకి వచ్చిన తర్వాత తన పుట్టింటికి వెళ్లి చికిత్స పొందినట్లు ఫిర్యాదులో పేర్కొంది.కాగా, స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడంతో అన్షిక తన తండ్రితో కలిసి డీసీపీని కలిసింది. ఈ నేపథ్యంలో పోలీస్ కానిస్టేబుల్ అనూజ్ పాల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఆ అధికారి ఆదేశించారు.

# యూపీలో దారుణం.. నలుగురు పిల్లల గొంతు కోసి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దారుణం చోటు చేసుకుంది. ఓ తండ్రి తన నలుగురు పిల్లల్ని అతి కిరాతకంగా గొంతుకోసి చంపేశాడు . ఆపై అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. షాజహాన్‌పూర్ ప్రాంతంలో బుధవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్పుర్ చచారి గ్రామానికి చెందిన రాజీవ్ కుమార్ (36)కు ముగ్గురు ఆడపిల్లలు స్మృతి (13), కీర్తి (9), ప్రగతి (7), కుమారుడు రిషభ్ (5) ఉన్నారు. బుధవారం రాత్రి వారు నిద్రిస్తున్న సమయంలో పదునైన కత్తితో నలుగురి పిల్లల గొంతు కోసి హత్య చేశాడు.

# భారతీయులకు అమెరికా మరో షాక్.. ఒకేసారి 2 వేల వీసా అపాయింట్‌మెంట్ల రద్దు..



**వాషింగ్టన్- నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి భారత దేశానికి షాకుల మీద షాకులు ఇస్తున్నారు. అక్రమ వలసదారులను ఇళ్లకు పంపిస్తూ.. వీసాల జారీలో కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. అయితే ఈసారి ఆయన ప్రమేయం లేకుండానే.. భారత దేశంలోని అమెరికా దౌత్య కార్యాలయం 2 వేల వీసా అపాయింట్‌మెంట్ల రద్దు చేసింది. అయితే ఇందుకు ఓ కారణం ఉందని.. అపాయింట్‌మెంట్ల వ్యవస్థలో ఓ భారీ లోపం ఉన్నట్లు గుర్తించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం తాజాగా భారీగా సంఖ్యలో వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసింది. పదులు, వందల సంఖ్యలో కాదు ఏకంగా వేల సంఖ్యలో వచ్చిన అపాయింట్‌మెంట్లను క్యాన్సిల్ చేసినట్లు తాజాగా ప్రకటించింది. ఏకంగా 2 వేల యూఎస్ వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేసినట్లు భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం బుధవారం ప్రకటన విడుదల చేసింది. ఈ అపాయింట్‌మెంట్లు అన్నీ మోసపూరిత కార్యకలాపాలతో సంబంధం ఉన్నాయని, అందుకే ఇంత భారీ మొత్తంలో రద్దు చేస్తున్నట్లు చెప్పుకొచ్చింది. అపాయింట్‌మెంట్ వ్యవస్థలో ఓ భారీ లోపాన్ని గుర్తించినట్లు దౌత్య కార్యాలయ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ అపాయింట్‌మెంట్లు అన్నీ బాట్స్ ద్వారా వచ్చినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎక్స్ పోస్టులో తెలిపారు. "బాట్స్ చేసిన 2 వేల వీసా అపాయింట్‌మెంట్లు భారత్‌లోని కాన్సులర్ బృందం రద్దు చేస్తోంది. మా షెడ్యూలింగ్ విధానాలను ప్రభావితం చేసే ఏజెంట్లు, ఫిక్సర్లను ఏమాత్రం సహించేది లేదు. ఈ అపాయింట్‌మెంట్లను రద్దు చేయడంతో పాటు.. ఆయా సంబంధిత ఖాతాలకు షెడ్యూలింగ్ అధికారాలను కూడా సస్పెండ్ చేస్తున్నాం. వీసా అపాయింట్‌మెంట్లలో మోసాలను నిర్మూలించేందుకు చేసే మా ప్రయత్నాలు కొనసాగిస్తాం. మోసాలు మేము ఏమాత్రం సహించేది లేదు" అని దౌత్య కార్యాలయం తన ఎక్స్ పోస్టులో పేర్కొంది.అమెరికాకు వ్యాపార, పర్యాటక, బీ1, బీ2, విద్యార్థి వీసాలకు అపాయింట్‌మెంట్ల కోసం సుదీర్ఘ సమయం వేచి ఉండాల్సిన వస్తుందన్న విషయం తెలిసిందే. అయితే ఏజెంట్లను డబ్బు చెల్లిస్తే కేవలం నెల రోజుల్లోనే అపాయింట్‌మెంట్లు వస్తుంటాయి. ఇది చాలా కాలంగా జరుగుతున్నదే. వ్యక్తిగతంగా వీసాలకు అపాయింట్‌మెంట్లు చేసుకున్న వారు కూడా సుదీర్ఘ కాలం వేచి ఉండలేక ఏజెంట్లకు డబ్బులు చెల్లించి ఈ తరహాలో అపాయింట్‌మెంట్లు పొందుతుంటారు. ఇది చాలా సర్వసాధారణంగా జరుగుతూ వస్తోంది. ఇలా అపాయింట్‌మెంట్లు ఇచ్చేందుకు ఏజెంట్లు ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు వసూలు చేస్తుంటారు.

# జ్యూస్ అమ్ముకునే వ్యక్తికి రూ.7.8 కోట్ల పన్ను నోటీసు..

## లబోదిబోమంటున్న చిరు వ్యాపారి



**న్యూఢిల్లీ-నవభూమి:** పండ్ల జ్యూస్ అమ్ముకుంటూ.. రోజుకు కేవలం 400 రూపాయల నుంచి రూ.500 మాత్రమే సంపాదించే ఓ చిరు వ్యాపారికి ఆదాయ పన్ను శాఖ అధికారులు నోటీసులు పంపారు. ముఖ్యంగా రూ.7.8 కోట్ల పన్ను కట్టాలని మార్చి 28వ తేదీ వరకు దీనిపై స్పందించాలంటూ వివరించారు. అది చూసిన తనకు ఏమీ అర్థం కాక స్నేహితుల దగ్గరకు వెళ్లాడు. ఈక్రమంలోనే రూ.7.8 కోట్ల పన్ను కట్టాలని చెప్పగానే షాక్ అయ్యాడు. వెంటనే లబోదిబోమంటూ అధికారుల వద్దకు పరుగులు పెట్టారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఉత్తర ప్రదేశ్‌లోని అలీఘర్ ప్రాంతానికి చెందిన 35 ఏళ్ల రయీస్ అహ్మద్ ఓ చిరు వ్యాపారం చేస్తున్నాడు. ముఖ్యంగా అదే ప్రాంతంలోని సివిల్ కోర్టు సమీపంలో సీజనల్ జ్యూస్ స్టాల్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే రోజుకు కేవలం రూ.400 నుంచి 500 రూపాయలు మాత్రమే సంపాదించే ఈయనకు మార్చి 18వ తేదీన ఓ నోటీసు వచ్చింది. అది తెరిచి చూసిన రయీస్ అహ్మద్‌కు విషయం అర్థం కాలేదు. ముఖ్యంగా రూ.7.8 కోట్ల పన్ను వచ్చిందని తెలిసిందే తప్ప అనేక అనుమానాలు కల్గాయి.దీంతో వెంటనే తన స్నేహితుల వద్దకు పరుగులు పెట్టాడు. నోటీసు చూపించి అదేంటని ప్రశ్నించాడు. ముఖ్యంగా స్నేహితులు చెప్పిన మాటలు విని కుప్పకూలిపోయాడు. తనకు రూ.7.8 కోట్ల పన్ను వచ్చిందని దాన్ని వెంటనే కట్టాలని.. అలాగే మార్చి 28వ తేదీ వరకు దీనిపై స్పందించాలని అందులో ఉన్నట్లు వివరించారు. తనకెలా ఇంత మొత్తంలో పన్ను వస్తుందని అడగ్గా.. స్నేహితులు స్థానికంగా ఉండే ఆదాయ పన్ను శాఖ అధికారుల వద్దకు వెళ్లాలని సూచించారు. దీంతో లబోదిబోమంటూనే రయీస్ అహ్మద్ అధికారుల వద్దకు పరుగులు పెట్టాడు.తానో చిరు వ్యాపారిని అని, రోజుకు కేవలం రూ.500 మాత్రమే సంపాదిస్తానని రయీస్ అహ్మద్ అధికారులతో చెప్పాడు. అంతేకాకుండా తానెప్పుడూ పెద్ద మొత్తంలో లావాదేవీలు కూడా జరపలేదని.. అలాంటప్పుడు ఈ నోటీసు ఎలా పంపించారని ప్రశ్నించాడు. దీంతో అధికారులు కూడా షాక్ అయ్యి... ఎవరైనా మీ పాన్ నెంబర్ ఉపయోగించి మోసాలకు పాల్పడి ఉంటే ఇలా జరిగే అవకాశం ఉందన్నారు. అదే జరిగిందని మీరు భావిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో రయీస్ అహ్మద్ అటునుంచి అటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకున్న సివిల్ లైన్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ నోటీసు గురించి రయీస్ అహ్మద్ మాట్లాడుతూ.. నోటీసులో ఉన్న విషయం తెలిసిన వెంటనే తనకు బీపీ ఎక్కువై పడిపోయానని చెప్పాడు. మాత్ర వేసుకుంటే తప్ప మళ్లీ లేవలేకపోయానని.. ఏం చేయాలో తెలియక అధికారుల చుట్టూ తిరిగానన్నాడు. పోలీసులు నిందితులను పట్టుకుంటే తన సమస్య తీరిపోతుందని.. త్వరగా నిందితులు దొరకాలని కోరుకుంటున్నట్లు విరించాడు.

# ప్రియుడితో భార్య పెళ్లి జరిపించిన భర్త..

## పిల్లల్ని కూడా తానే చూసుకుంటూ..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆమెకు అప్పటికే పెళ్లి అయింది. ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. కానీ భర్త సర్వస్వంగా బతకాల్సిన ఆమె మరో వ్యక్తితో ప్రేమలో పడింది. గుట్టుగా ఇంట్లోనే ఉంటూ కథ నడిపిస్తోంది. అయితే ఆలస్యంగా విషయం తెలుసుకున్న భర్త.. భార్యకు ఆమె ప్రియుడితో పెళ్లి చేయాలనుకున్నాడు. ఈ నిర్ణయాన్ని ఆమెతో చెప్పి.. ఆపై నేరుగా కోర్టుకు తీసుకెళ్లి ఆమె ప్రియుడితో పెళ్లి జరిపించాడు. గ్రామస్థులందరికీ తెలియాలని ఊరికి తీసుకెళ్లి గుడిలో వివాహ తంతు జరిపించాడు. తానే పెళ్లి పెద్దగా మారి ఆశీర్వదించాడు కూడా. అంతేకాదండోయ్.. తమకు పుట్టిన ఇద్దరు పిల్లల బాధ్యత కూడా తానే తీసుకుంటానన్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఉత్తర ప్రదేశ్ సంత్ కబీర్ నగర్‌కు చెందిన బబ్లూ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన రాధికను పెళ్లి చేసుకున్నాడు. 2017లో వీరి పెళ్లి జరగ్గా.. అన్యోన్య దాంపత్యానికి ప్రతీకలుగా ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. ప్రస్తుతం వారి వయసు 9, 7 కాగా.. భార్యబిడ్డల సంరక్షణార్థం వివిధ ప్రాంతాల్లో పని కోసం వెళ్తున్నాడు బబ్లూ. ఇలా పనీ పనీ అంటూ పదే పదే భర్త వేర్వేరు ప్రాంతాలకు వెళ్లగా.. రాధిక అదే గ్రామానికి చెందిన ఓ అబ్బాయితో ప్రేమలో పడింది. ఎవరికీ తెలియకుండా రాధిక అతడితో కొన్నేళ్లుగా ప్రేమాయణం సాగిస్తోంది. భర్త, పిల్లలు లేని సమయంలో అతడు నేరుగా రాధిక ఇంటికి వచ్చి మరీ ఆమెతో గడిపేవాడు. ఇలా చాలా కాలంగానే వీరిద్దరి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుండగా.. ఇటీవలే విషయం గుర్తించాడు భర్త బబ్లూ. ఆపై నేరుగా భార్యనే అడగ్గా.. ఆమె కూడా నిజమేనని చెప్పింది. కానీ ఒక్క మాట కూడా తిట్టకుండా, కొట్టకుండా ఉన్న బబ్లూ.. భార్యను ప్రేమతో మార్చుకోవాలనుకున్నాడు. చాలానే ప్రయత్నాలు చేశాడు. కానీ ప్రియుడో మోజులో పడ్డ రాధిక మాత్రం భర్త ప్రేమను అర్థం చేసుకోలేదు. కానీ తమకు పిల్లలు ఉండడంతో.. గ్రామ పెద్దలకు చెప్పించి ఆమెను ఒప్పించాలనుకున్నాడు. అయినప్పటికీ రాధిక మారలేదు. ఎవరు ఎంత చెప్పినా ప్రియుడే కావాలని మొండి పట్టు పట్టింది. భర్త, పిల్లలకంటే తనకు ప్రియుడే ఎక్కువని తేల్చింది. దీంతో చేసేదేమీ లేక బబ్లూ.. తన భార్యను ప్రియుడికి ఇచ్చి పెళ్లి చేయాలనుకున్నాడు. అదే విషయాన్ని రాధిక, ఆమె ప్రియుడికి చెప్పగా వారు కూడా ఓకే చెప్పారు. ఈక్రమంలోనే ముందుగా కోర్టుకు తీసుకెళ్లి తన భార్యకు విడాకులు ఇస్తానని.. ఆమె ప్రియుడితో పెళ్లి జరిపిస్తానని బబ్లూ వివరించాడు. పరస్పర అంగీకారంతో ఇది జరగ్గా కోర్టు కూడా సరేనంది. వీరిద్దరికీ విడాకులు మంజూరు చేసింది.

# 2035 ఖర్చుల్లో సగం జెడ్ జనరేషన్ దే.. రిపోర్టు చెప్పిందిదే!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆసక్తికర నివేదిక ఒకటి విడుదలైంది. ఇప్పటికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ తన సత్తా చాటుతున్న సంగతి తెలిసిందే. రానున్న రోజుల్లో ఇది మరింత పెరుగుతుందని చెబుతున్నారు. దేశీయంగా వినియోగదారుల సంఖ్య శరవేగంగా పెరుగుతోంది. చిన్న కుటుంబాలు భారీగా పెరుగుతున్నాయి. దీంతో 2034 నాటికి దేశంలో వినియోగం రెట్టింపు అవుతుందని.. ప్రధాన ఆర్థిక వ్యవస్థలను భారత్ అధిగమిస్తుందన్న అంచనాను ఏంజిల్ వన్ రిపోర్టు వెల్లడించింది. ఇందులో పేర్కొన్న అంశాల్ని చూస్తే.. వినియోగానికి జెడ్ జనరేషన్ ముందు ఉంటుం దని.. అదే సమయంలో పొదుపు లోనూ దూసుకెళ్లటం ఖాయమని చెబుతు న్నారు. అవసరమైన వస్తువల్ని సొంతం చేసుకో వటం కోసం పొదుపు చేసుకునే సొమ్మునే వినియో గించే తీరు ఉంటుందని చెబుతు న్నారు. దేశంలో విని యోగం స్థూల దేశీయ ఉత్పత్తిలో 56 శాతం వాటా ఉందంటున్నారు. గుర్తించిన అమెరికా దేశంలో చిన్న కుటుంబాలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. దీంతో.. జనాభా పెరుగుదల కంటే ఇళ్ల సంఖ్యలో పెరుగుదల ఎక్కువగా ఉంటోంది. రాబోయే పాతికేళ్లలో భారత్ లో పొదుపు గడిచిన ఇరవైఐదేళ్ల మొత్తం పొదుపు కంటే పది రెట్లు ఎక్కువగా ఉండనుందని అంచనా వేస్తున్నారు. 1997 నుంచి 2023 ఆర్థిక సంవత్సరం మధ్య దేశంలో మొత్తం సేవింగ్స్ 12 ట్రిలియన్ డాలర్లుగా చెప్పాలి. మన రూపాయిల్లో చెప్పాల్సి వస్తే.. రూ.పది కోట్ల కోట్లు (10,32,00,000 కోట్లు) 2047 నాటికి ఇది కాస్తా 103 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకోనుంది. మన రూపాయిల్లో చెప్పాలంటే రూ.88.58 కోట్ల కోట్లుగా (రూ.88,58,00,000 కోట్లు) చెప్పాలి. వినియోగం భారీ స్థాయిలో పెరిగేందుకు ఇది సాయం చేయనుంది. ఇటీవల కేంద్ర బడ్జెట్ లో పన్ను ఊరట కారణంగా ప్రజల చేతుల్లోకి రూ.లక్ష కోట్లు అదనంగా అందుబాటులోకి వస్తాయన్న అంచనాను వ్యక్తం చేసింది. దీంతో రూ.3.3 లక్షల కోట్లు పెరుగుతుందని.. ఇది దేశీయ జీడీపీని ఒక శాతం పెంచే వీలుందని చెబుతున్నారు. అమెరికా..చైనాలో అనవసర ఖర్చులు అవసరాల్ని అధిగమిస్తే.. మన దేశంలో ఆదాయంతో పాటు పొదుపు పెరుగుతున్న అంశాన్ని ప్రస్తావించింది. కన్సూమర్ ఎలక్ట్రానిక్స్.. దుస్తులు. ఉపకరణాలు.. ఆభరణాలు.. అనుభూతి కోసం వినియోగదారులు అధికంగా ఖర్చు చేయనున్నట్లు చెప్పింది. ఇప్పటికీ 92 శాతం రిటైల్ వ్యాపారం కిరాణా దుకాణాల ద్వారా జరుగుతుందని.. మార్కెట్ వాటాను పెంచుకోవటానికి ఆధునిక రిటైల్ కు భారీ అవకాశం ఉందని తెలిపింది. 1996-2012 మధ్యన పుట్టిన వారిని జెడ్ జనరేషన్ గా పిలవటం తెలిసిందే. 2035 నాటికి భారతదేశం మొత్తం చేసే ఖర్చులో ఈ తరం వారు చేసే ఖర్చు 50 శాతం ఉండటం గమనార్హం.

# నెట్టింట అభినందనలు... హోంమంత్రి అనిత సంచలన వీడియో!

**అమరావతి-నవభూమి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కాస్త టెక్నాలజీని ఎక్కువగా వాడుతూ ప్రజాసేవలో దూసుకుపోతుందనే విషయంపై చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ మొదలవ్వగా... డ్రోన్ లను పోలీసులు పక్కాగా యూజ్ చేసుకుంటున్నారనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తాజాగా ఎక్స్ వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. ఇప్పుడు ఈ వీడియో సంచలనంగా మారిందనే చెప్పాలి. గతంలో పెద్దగా ఎన్నడూ చూడని విషయం ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లాలో వెలుగుచూడటంతో విషయం వైరల్ గా మారింది. కామెంట్ సెక్షన్ లో నెటిజన్లు ఆసక్తికరంగా స్పందిస్తున్నారు. ఎలిక్స్ పార్టీ తర్వాత 20 ఏళ్ల మోడల్ మిస్సింగ్.. ఏం జరిగింది? వివరాల్లోకి వెళ్తే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తాజాగా ఎక్స్ వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. ఇందులో భాగంగా... ఏపీ పోలీస్ శాఖలో డ్రోన్ టెక్నాలజీని ఎంత కీలకంగా ఉపయోగిస్తున్నారనే విషయంపై ఆసక్తికర పోస్ట్ పెట్టారు. విజిబుల్ పోలీసింగ్, ఇన్విజిబుల్ పోలీస్.. అన్న నినాదానికి అర్థం చెప్పిన ఘటన ఇది అని పేర్కొన్నారు. ఇదే సమయంలో... ఎవరికీ దొరక్కుండా లారీలో పేకాడుతున్న వారిని విజయనగరం పోలీసులు డ్రోన్ సాయంతో గుర్తించి అరెస్ట్ చేశారని.. టెక్నాలజీతో నేరాలను నియంత్రిస్తున్న పోలీసులకు అభినందనలు అని ఈ సందర్భంగా హోంమంత్రి.. విజయనగరం జిల్లా పోలీసులను అభినందించారు. రేవంత్ ఆవేదన వైరల్ చంద్రబాబు నాయుడు, లోకేష్ లను ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేసిన ఈ వీడియోలో... విజయనగరం జిల్లాలో ఓ ప్రాంతంలో.. లారీలను పార్క్ చేసి, దానిపై కూర్చొని పలువురు పేకాట ఆడుతున్నారు. ఈ సమయంలో తమ కళ్లు గప్పి పేకాట ఆడుతుండగా... డ్రోన్ కెమెరాల సాయంతో గుర్తించిన పోలీసులు.. వాహనంలో అక్కడకు చేరుకుని, లారీ ఎక్కి వారిని చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో... పోలీసులు చేసిన ఈ పనికి నెట్టింట ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ వీడియో చూసిన వారు పోలీసుల పనితీరును, కూటమి ప్రభుత్వ పెర్ఫార్మెన్స్ ను మెచ్చుకుంటున్నారు. ఇదే సమయంలో... మిగిలిన నేరాల విషయాల్లోనూ ఇదే స్థాయిలో పెర్ఫార్మెన్స్ చేయాలని కోరుకుంటున్నారు.

# కర్ణాటకలో పాల ధరలు పెంపు.. లీటరుపై ఎంతంటే..?





**న్యూఢిల్లీ-నవభూమి:** కర్ణాటక ప్రభుత్వం ప్రజలకు షాకిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా నందిని పాల ధరలను పెంచు తూ నిర్ణయం తీసుకుంది. లీటరుపై ఏకంగా రూ.4 పెంచుతున్నట్లు ప్రకటించింది. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ రైతు సంఘాల డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిద్ధరామయ్య ప్రభుత్వం తెలిపింది. కాగా, పాల ధరలను లీటరుపై రూ.5 పెంచాలని ప్రతిపాదన రాగా.. ప్రభుత్వం లీటరుపై 4 పెంచాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంతో రూ.44గా ఉన్న ఒక లీటరు నందిని పాల ప్యాకెట్ ధర రూ.48కి పెరగనుంది.కాగా, నందిని పాల ధరలను కేఎంఎఫ్ ఏటా పెంచుతూ వస్తున్న విషయం తెలిసిందే. చివరిసారిగా జూన్ 2024లో నందిని పాల ధరలను పెంచిన విషయం తెలిసిందే. అప్పుడు లీటరుపై రూ.2 పెంచింది. అంతకు ముందు జులై 2023లో నందిని పాల ధరలను లీటరుపై రూ.3 పెంచింది. ఇప్పుడే ఏకంగా రూ.4 పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించడం గమనార్హం.ఇక కాఫీ బ్రూవర్ల సంఘం ఇటీవలే మార్చి నాటికి కాఫీ పౌడర్ ధరలను కిలోకు రూ.200 పెంచనున్నట్లు ప్రకటించింది. ఇక %దీమీజ% బస్సులు, నమ్మ మెట్రో టికెట్ ఛార్జీలు పెరిగాయి. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం నీటి సుంకాన్ని పెంచేందుకు పరిశీలన చేస్తోంది. ఇంతలో, విద్యుత్తు వినియోగదారులపై భారం పడనున్నది. ఏప్రిల్ 1 నుంచి ప్రతి యూనిట్‌కు అదనంగా 36 పైసల చొప్పున సర్‌చార్జి చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం చెల్లించాల్సిన పెన్షన్, గ్రాట్యుటీ(పీ అండ్ జీ) వాటాను విద్యుత్తు వినియోగదారుల నుంచి రాబట్టాలని విద్యుత్తు సరఫరా కంపెనీలను (ఎస్కామ్స్) కర్ణాటక విద్యుత్తు నియంత్రణ కమిషన్(కేఈఆర్‌సీ) ఆదేశించిన దరిమిలా ఈ నిర్ణయం వెలువడింది. ఇలా.. నిత్యావసర వస్తువుల నుంచి నీరు, బస్సు ఛార్జీలు, విద్యుత్ ఛార్జీల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో పాల ధరలు పెంపు మరింత భారం కానుంది.

# శిశువుల ఐసీయూలో డాక్టర్, నర్సింగ్ సిబ్బంది మధ్య ఘర్షణ.. తర్వాత ఏం జరిగిందంటే?

**జైపూర్-నవభూమి:** ప్రభుత్వ ఆసుపత్రిలోని శిశువుల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)లో డాక్టర్, నర్సింగ్ సిబ్బంది మధ్య వాగ్వాదం జరిగింది. ఇది ఘర్షణకు దారి తీయడంతో వారి మధ్య కొట్లాట జరిగింది. సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం జవహర్‌లాల్ నెహ్రూ హాస్పిటల్‌లోని ఎన్ఐసీయూలో డాక్టర్ చంద్రప్రకాష్ డ్యూటీ నిర్వహించారు. మహిళా నర్సు మాస్క్ ధరించకుండా పని చేయడంపై మందలించారు.అలాగే నర్సింగ్ సిబ్బందికి కొన్ని పనులు అప్పగించారు.కాగా, డాక్టర్ చంద్రప్రకాష్ చెప్పిన పని చేసేందుకు మేల్ నర్సు సురేష్ నిరాకరించాడు. దీంతో అతడ్ని ప్రశ్నించడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో సురేష్ దూకుడుగా ప్రవర్తించాడని, చెప్పు, ఐరన్ ప్లేట్‌తో తనను కొట్టాడని డాక్టర్ చంద్రప్రకాష్ ఆరోపించారు.





## ఓటీటీలోకి షాహిద్ కపూర్ 'దేవా'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

బాలీవుడ్ నటుడు పూజాహెగ్డే ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దేవా' బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రాగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిశ్రమ స్పందనలు సొంతం చేసుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం మార్చి 28 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ వెల్లడించింది. ఏసీపీ దేవ్ (షాహిద్ కపూర్) నిజాయతీ పరుడైన ఒక పోలీస్ అధికారి. డ్యూటీ మైండెండ్‌గా ఉంటూ తనదైన యాటిట్యూడ్‌తో కనిపిస్తాడు. అయితే ఓ కేసు మిస్టరీని చేధించే క్రమంలో అతడికి యాక్సిడెంట్ జరుగుతుంది. ఆ యాక్సిడెంట్‌లో గతం మరిచిపోతాడు. దీంతో ఒక కీలకమైన కేసు మధ్యలోనే ఆగిపోతుంది. అయితే ముంబైలో కీలకంగా మారిన కేసు ఏమిటి? దేవ్ గతం మరిచిపోవడంతో కేసు విచారణలో ఏం జరిగింది? జర్నలిస్టు దివ్య సతాయే (పూజా హెగ్డే)కు దేవ్ ఉన్న సంబంధం ఏమిటి? దేవ్ గతం మరిచిపోవడంతో దివ్య ఏం చేసింది? గతం మరిచిపోవడానికి ముందు.. ఆ తర్వాత దేవ్ జీవితం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే దేవ్ సినిమా కథ.

నవచిత్ర



## ఊపేయడానికి సిద్ధమైన హాట్ బ్యూటీ!



'ఇస్మార్ట్ శంకర్'తో హాట్ బ్యూటీగా వెలుగులోకి వచ్చిన నభా నటేష్ గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. దీంతో నభా అవకాశాలకు దూరమైంది. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటూ అటెన్షన్ డ్రా చేస్తుంది. ఇన్‌స్టాలో వెడెక్కించే ఫోటోలతో..భంగిమలతో అలరిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా బ్యూటీ ఐటం భామగా కొత్త టర్నింగ్ తీసుకుంది. అదీ బాలీవుడ్ లో ఆ ఛాన్స్ రావడం విశేషం. సన్ని డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని అనే యాక్షన్ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ! ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్- పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు హిందీలోనే నిర్మిస్తున్నాయి. ఇందులో ఐటం పాటకు పలువురు భామల్ని పరిశీలించి చివరిగా నభా నటేష్ ని ఎంపిక చేసారు. ఈ పాట కోసం హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఓ భారీ సెట్ ని సిద్ధం చేసారు. నేటి నుంచే ఆ పాట చిత్రీ కరణ కూడా మొదలవుతుందని సమాచారం. ఇప్పటి వరకూ నభా నటేష్ ఐటం పాటల్లో నటించలేదు. తొలిసారి ఆ రకంగానూ అమ్మడు అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. హీరోయిన్ అవకాశాలు లేని నేపథ్యం లో? మొదలైన ఈ కొత్త జర్నీతోనైనా బిజీ అవుతుందేమో చూడాలి. తెలుగులో చివరిగా డార్లింగ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా గత ఏడాది రిలీజ్ అయింది. ఆ తర్వాత మళ్లీ కొత్త ప్రాజెక్ట్ దేనికి సైన్ చేయలేదు.




## కిస్సిక్ మేకింగ్ చూశారా..!


అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన 'పుష్ప 2' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమా విజయంలో అన్ని విషయాలతో పాటు సంగీతం కూడా అత్యంత కీలకంగా వర్క్ చేసింది అనడంలో సందేహం లేదు. సినిమాలోని అన్ని పాటలకు మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా కిస్సిక్ సాంగ్ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమా స్థాయిని పెంచడంలో కిస్సిక్ సాంగ్ కీలక పాత్ర పోషించింది, సినిమా విజయంలో కీలక పాత్ర పోషించింది అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కిస్సిక్ పాటలో అల్లు అర్జున్‌తో శ్రీలీల వేసిన స్టెప్స్‌కి మంచి స్పందన వచ్చింది. బాలీవుడ్ హీరోయిన్‌తో చేయాలనుకున్న కిస్సిక్ పాటను శ్రీలీలతో చేసిన విషయం తెల్సిందే. శ్రీలీల స్టెప్పుతో వార్నర్, నితిన్ డ్యాన్స్.. రాబిన్ హుడ్ బజ్ టాప్ గేర్ లో! గణేష్ ఆచార్య కొరియోగ్రఫీ అందించిన కిస్సిక్ సాంగ్ మేకింగ్ వీడియో తాజాగా విడుదలైంది. సాధారణంగా మేకింగ్ వీడియో అంటే నిమిషం లేదా రెండు నిమిషాలు ఉంటుంది. కానీ ఈ మేకింగ్ వీడియో విభిన్నంగా మొత్తం పాట ఉన్నంత సేపు ఉంది. నాలుగు నిమిషాలకు పైగా ఉన్న ఈ మేకింగ్ వీడియో రియల్ టైం పాట ఎలా ఉంటుందో దాన్ని చూపిస్తూ అక్కడక్కడ మేకింగ్ విజువల్స్‌ను వదిలారు. దాంతో పాట చూస్తున్న ఫీల్ కలగడంతో మేకింగ్ విజువల్స్‌ను చూసే అవకాశం కూడా ప్రేక్షకులకు ఈ వీడియోతో దక్కింది. అందుకే తక్కువ సమయంలోనే ఈ వీడియోకు లక్షకు పైగా వ్యూస్ వచ్చాయి. సినిమా వచ్చి నాలుగు నెలలు అవుతున్నా క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఇదే బాండింగ్ సినిమా వరకు వెళితే.. కిస్సిక్ సాంగ్‌తో శ్రీలీలకు పాన్ ఇండియా రేంజ్‌లో మంచి గుర్తింపు లభించింది. ముఖ్యంగా శ్రీలీల డాన్స్ గురించి అంతా మాట్లాడుకునే విధంగా ఉందంటూ అంతా కామెంట్ చేశారు. అల్లు అర్జున్‌కు శ్రీలీల సరి జోడీ కాదు అంటూ కొందరు కామెంట్ చేసినా ఓవరాల్‌గా సినిమాలోని కిస్సిక్ సాంగ్‌కి హిట్ టాక్ దక్కింది. సినిమా విజయంలో కిస్సిక్ కీలక పాత్ర పోషించింది అనడంలో సందేహం లేదని సినీ విశ్లేషకులు సైతం అభిప్రాయం వ్యక్తం చేశారు. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న పుష్ప 2 సినిమాలో హీరోయిన్‌గా రష్మిక మందన్న నటించిన విషయం తెల్సిందే. ఈ మేకింగ్ వీడియోలో రష్మిక మందన్నను చూడవచ్చు. %ూశ్రీంశీ =ఝ౦% - శ్రుతిహాసన్ కలల డైరెక్టర్ ఎవరో తెలుసా? పుష్ప 1 లో అల్లు అర్జున్‌తో ప్రత్యేక పాట ఊ అంటావా లో సమంత నటించిన విషయం తెల్సిందే. మొదటి పార్ట్‌లో ఐటెం సాంగ్ సూపర్ హిట్ దక్కించుకున్న నేపథ్యంలో సెకండ్ పార్ట్‌లో ఆ స్థాయిలో ఐటెం సాంగ్ ఉంటుందా అనే అనుమానంను కొందరు వ్యక్తం చేశారు. కిస్సిక్ సాంగ్ ఏకంగా సమంతను కూడా మెప్పించే విధంగా రూపొందింది. సమంత సైతం కిస్సిక్‌కి మంచి రివ్యూను ఇచ్చిన విషయం తెల్సిందే. పుష్ప 2 సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.1850 కోట్ల వసూళ్లు రాబట్టడం ద్వారా పాన్ ఇండియా రేంజ్‌లో అరుదైన రికార్డ్‌లను నమోదు చేసింది. హిందీలో ఈ సినిమా దాదాపు వెయ్యి కోట్ల వసూళ్లు రాబట్టి నెం.1 స్థానంలో నిలిచింది.

## శ్రుతిహాసన్ కలల డైరెక్టర్ ఎవరో తెలుసా?

విశ్వనటుడు కమల్ హాసన్ వారసురాలిగా శ్రుతి హాసన్ చిత్ర పరిశ్రమలోకి వచ్చి రాణిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తమిళ, తెలుగు, హిందీ చిత్రాల్లో నటించింది. నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకుంది. ఎంతో మంది హీరోలతో ..మరెంతో మంది స్టార్ డైరెక్టర్లతో పనిచేసింది. సాధారణంగా ఏ హీరోయిన్ అయినా పనిచేయాలనే డైరెక్టర్ ఎవరు? అంటే వెంటనే మణిరత్నం పేరు చెబుతుంటారు. ఆయన జానర్ మంచి రొమాంటిక్ స్టోరీల్లో నటించాలని ఆశ పడుతుంటారు. ఆ తర్వాత శంకర్ పేరు వినిపిస్తుంది. ఇండియన్ సినిమాలో వీళ్లిద్దరు ఎంతో ప్రత్యేకమైన డైరెక్టర్లు. కాలం మారినా..తరాలు మారినా? వాళ్లతో పనిచేయడం అన్నది ప్రతీ నటి ఓ డ్రీమ్గా భావిస్తుంది. కానీ శ్రుతి హాసన్ డ్రీమ్ లో ఆ స్టార్ డైరెక్టర్లు ఇద్దరు లేరు. శ్రుతి హాసన్ కలల డైరెక్టర్ ఎవరు? అంటే యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్ పేరు చెప్పింది. ఈయన పట్టు మని పది సినిమాలు కూడా తీయలేదు. చేసింది నాలుగైదు సినిమాలే. అయితే దర్శకుడిగా తనకంటూ ఓ బ్రాండ్ ని క్రియేట్ చేసుకున్నాడు. పాన్ ఇండియా మార్కెట్ లో లోకేష్ అంటే ఓ బ్రాండ్. తనకంటూ ఓ యూనివర్స్ ని క్రియేట్ చేసుకుని సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడతను సూపర్ స్టార్ రజనీ కాంత్ హీరోగా కూలీ చిత్రం తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో శ్రుతి హాసన్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తుంది. ఆ రకంగా శ్రుతి హాసన్ డ్రీమ్ కూలీ చిత్రంతో నెర వేరుతుంది. ఈ సినిమా కంటే ముందే అమ్మడు లోకష్ తో కలిసి ఓ యాడ్ షూడ్ లో రొమాంటిక్ గానూ నటించింది. ఆ షూట్ తర్వాత ఇద్దరి మధ్య రిలేషన్ ఉన్నట్లు సోషల్ మీడియాలో కథనాలు కూడా వచ్చాయి.



## అందాల పీసీ మళ్లీ వచ్చింది!



గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా చాలా రోజుల తర్వాత ఇండియన్ మూవీలో నటిస్తుంది. అదీ మన టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న సినిమా కావడం విశేషం. గత నెలలో హైదరాబాద్ షెడ్యూల్‌లో ప్రియాంక చోప్రా పాల్గొన్న విషయం తెల్సిందే. %ూావీదీ%29 సినిమా షూటింగ్‌లో పాల్గొనడం కోసం అమెరికా నుంచి ఆ సమయంలో వచ్చిన ప్రియాంక చోప్రా హైదరాబాద్‌లో కొన్ని రోజుల పాటు ఉండి షూటింగ్ పూర్తి చేసుకుని ముంబై వెళ్లి పోయింది. అక్కడ తన సోదరుడి వివాహ వేడుకల్లో పాల్గొంది. దాదాపు వారం నుంచి పది రోజుల పాటు ఆ వివాహ వేడుకల్లో ప్రియాంక చోప్రా తన భర్తతో కలిసి పాల్గొంది. పెళ్లి వేడుకల తర్వాత అమెరికా వెళ్లి పోయిన ప్రియాంక చోప్రా తిరిగి ఇండియాకు వచ్చింది. హైదరాబాద్‌కి వచ్చినట్లు ఈమె స్వయంగా చెప్పుకొచ్చింది. ఈమె ఇండియాకు వచ్చింది అంటే కచ్చితంగా %ూావీదీ%29 సినిమా కొత్త షెడ్యూల్ కోసం అయ్యి ఉంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మహేష్ బాబు, ప్రియాంక చోప్రా కాంబో సీన్స్‌ను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొదటి షెడ్యూల్‌ను అల్యూమీనియం ఫ్యాక్టరీలో నిర్వహించిన మేకర్స్ సెకండ్ షెడ్యూల్‌ను ఒడిశాలో నిర్వహించారు. మూడో షెడ్యూల్ ఎక్కడ అనే విషయమై క్లారిటీ రావాల్సి ఉంది. ఏమాత్రం బ్రేక్ తీసుకోకుండా రాజమౌళి ఈ సినిమాను బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ తో ప్లాన్ చేస్తున్నాడు. ప్రియాంక చోప్రా ఇండియా రావడంకు ముందు ఈ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. అమెరికాలో ఈ ఫోటోను తీసుకుని ఉంటుంది. అందాల ప్రియాంక చోప్రా వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని, పాతికేళ్ల పడుచు అమ్మాయి తరహాలో ప్రియాంక చోప్రా ఈ పోటోలో కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. సన్నని ఫిజిక్‌తో పాటు, చక్కని రూపం ఈ అమ్మడి సొంతం. అందుకే ఈమెకు బాలీవుడ్ నుంచే కాకుండా ఏకంగా హాలీవుడ్‌లోనూ ఈమెకు అభిమానులు ఉన్నారు. హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌ల్లోనూ ఈమె నటిస్తూ కన్నుల విందు చేస్తుంది. ఫుల్ జీన్స్ ధరించి, వైట్ టాప్‌లో హొయలు పోతూ పీసీ సెల్ఫీకి పోజ్ ఇచ్చింది. పీసీ నావెల్ రింగ్ నెటిజన్స్ చూపు తిప్పనివ్వడం లేదు. మహేష్ బాబు సినిమాలో ఈమెను ఎప్పుడు చూస్తామా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదే బాండింగ్ సినిమా వరకు వెళితే.. సినిమాలో మహేష్ బాబుకు ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుందా లేదంటే కీలక పాత్రలో కనిపించబోతుందా అనే ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో మరో హీరోయిన్ ఉంటుంది అనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రియాంక పాత్ర గురించి మరింతగా చర్చ జరుగుతోంది. అసలు విషయం ఏంటి అనేది రాజమౌళి నోరు తెరిస్తే కాని తెలిసే అవకాశం లేదు. త్వరలో రాజమౌళి ఈ సినిమా విషయమై అన్ని విషయాలను వెల్లడించేందుకు గాను మీడియా సమావేశం ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రియాంక చోప్రా మరో వైపు హాలీవుడ్‌లో ఒక సినిమాను చేయడంతో పాటు మరో వెబ్ సిరీస్‌ను చేస్తున్నట్లు తెలుస్తోంది.

## బన్నీ.. ఒకేసారి రెండు టార్గెట్లు!



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌ను 'పుష్ప 2' మరో ఎత్తుకు తీసుకెళ్లింది. సుకుమార్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 1800 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి బన్నీకి పాన్ ఇండియా స్టార్‌డమ్ ముద్ర వేసింది. అయితే ఈ రెండు భాగాల 'పుష్ప' కోసం బన్నీ దాదాపు ఐదేళ్ల సమయం వెచ్చించాల్సి వచ్చింది. ఇది ఆయనకు స్టార్ హీరోగా ఉండే అత్యున్నత సమయంలో చాలా ఎక్కువ టైం. ఇప్పుడు అదే లోటును భర్తీ చేయడానికి బన్నీ పూర్తిగా స్పీడ్ మోడ్‌లోకి మారిపోయారు. పుష్ప 2 విజ యంతో పాటు వచ్చిన వన్ మేన్ మాస్ ఇమేజ్‌ను ఉపయోగించుకుంటూ, అల్లు అర్జున్ తన తదుపరి ప్రాజెక్టులకు క్లియర్ షెడ్యూల్ ప్లాన్ చేసుకున్నాడు. ఇందులో భాగంగా అట్లీ డైరెక్షన్‌లో ఓ భారీ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌కు కమిట్ అయ్యాడు. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్, ప్రీ ప్రొడక్షన్ పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయి. ఇది పూర్తిగా మాస్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తూ రూపొందించనున్న చిత్రంగా తెలుస్తోంది. ఇప్పటికే నిర్మాత నాగవంశీ త్రివిక్రమ్ దర్శకత్వంలో బన్నీ చేయబోయే సినిమా గురించి క్లారిటీ ఇచ్చాడు. "అల్లు అర్జున్ గారు రెండు సినిమాలను ఒకేసారి ప్లాన్ చేయాలనుకున్నారు. మేము మా షూటింగ్ షెడ్యూల్‌ను కూడా అలా ప్లాన్ చేస్తున్నాం. త్రివిక్రమ్ గారి సినిమా 2025 ద్వితీయార్థంలో స్టార్ట్ అవుతుంది," అంటూ వెల్లడించారు. అంటే అట్లీ సినిమా షూటింగ్ కొనసాగుతుండగానే త్రివిక్రమ్ చిత్రం సెట్స్‌పైకి రానుంది. ఒకదాని తర్వాత ఒకటి కాకుండా, రెండింటినీ సమాంతరంగా చేయాలన్నది బన్నీ ఫిక్స్ చేసిన డెడ్‌లైన్. ఇది చూస్తే బన్నీ గతంలో చేసిన తప్పును మళ్లీ చేయకుండా, మార్కెట్‌ను పూర్తిగా క్యాష్ చేసుకునే దిశగా దూసుకెళ్తున్నాడనే విషయం స్పష్టమవుతోంది. స్టార్ హీరోగా ఉన్న సమయంలో ఎక్కువ సినిమాలు చేయడం, ఎక్కువ మార్కెట్ బేస్ సెట్ చేసుకోవడం ఇప్పుడు అవసరమైనది. 'పుష్ప 2' తో వచ్చిన మ్యానరిజమ్, క్రేజ్‌ను కాపాడుకోవాలంటే కన్సిస్టెంట్‌గా సినిమాలు విడుదల చేయాల్సిన అవసరం బన్నీకి ఉంది. ప్రస్తుతం త్రివిక్రమ్ స్క్రిప్ట్ వర్క్‌లో బిజీగా ఉన్నాడు. అట్లీ సినిమా కూడా బన్నీ సిగ్నల్ ఇవ్వగానే సెట్స్‌పైకి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులు 2025లో బ్యాక్ టు బ్యాక్ బన్నీని పాన్ ఇండియా స్టార్‌గా మరింత ఎస్టాబ్లిష్ చేసే అవకాశాలున్నాయి. అన్ని విషయాల్లో క్లారిటీ, కంట్రోల్ ఉన్న బన్నీకి ఇప్పుడు తక్కువ టైమ్‌లో ఎక్కువ వర్క్ చేయాల్సిన అవసరం ఉంది. మరి ఈ ప్రయత్నంలో అతని మార్కెట్ రేంజ్, అలాగే హీరోగా క్రేజ్.. ఇంకా ఏ స్థాయిలో పెరుగుతుందో చూడాలి.

## వరల్డ్ కప్ విజేతలకు రికార్డు ప్రైజ్‌మనీ.. 1,000 కోట్లు ఇవ్వనున్న ఫిఫా..!




**న్యూఢిల్లీ-నవభూమి:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య(ఫిఫా) కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో జరుగబోయే క్లబ్ వరల్డ్ కప్(%జశ్రీబఎ ఔశీతీశ్రీ‌స జబజూ%) టోర్నమెంట్‌ను దృష్టిలో పెట్టుకొని రికార్డు ప్రైజ్‌మనీ ప్రకటించింది. టైటిల్ పోరులో గెలుపొందిన జట్టుకు 125 మిలియన్ డాలర్లు(రూ.1000 కోట్లకు పైగా) నగదు బహుమతి ఇవ్వనున్నట్టు తెలిపింది ఫిఫా. ఈ విషయాన్ని గురువారం అధ్యక్షుడు గియన్ని ఇన్‌ఫాంటినో అధికారికంగా వెల్లడించాడు. ఫిఫా వరల్డ్ కప్ విన్నర్‌కు ఇచ్చే మొత్తంతో పోల్చితే ఇది దాదాపు 10 రెట్లు అధికం కావడం విశేషం.

ఈ మెగా ఈవెంట్ ద్వారా వచ్చే రూ.84వేల కోట్ల ఆదాయాన్నిపాల్గొనే అన్ని జట్లకు పంపిణీ చేస్తామని ఇన్‌ఫాంటినో తెలిపాడు. అంతేకాదు ఇకపై ప్రతి నాలుగేళ్లకు ఓసారి క్లబ్ వరల్డ్ కప్ నిర్వహిస్తామని వెల్లడించాడు. 'అమెరికా వేదికగా జూన్‌లో క్లబ్ వరల్డ్ కప్ జరుగనుంది. ఈ నేపథ్యంలో అన్ని ఫుట్‌బాల్ క్లబ్స్‌కు ఆర్థికంగా చేయూతనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకున్నాం.

## గంభీర్‌కు షాక్.. టీమిండియా సహాయ సిబ్బందిపై వేటు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ముగియగానే ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది టీమిండియా. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ బోర్డుకీలక నిర్ణయం తీసుకోనుంది. టీమిండియా సహాయక సిబ్బందిని కుదించాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో పాటు అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ కుమార్‌లను తొలగించేందుకు మొగ్గు చూపుతోందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం భారత జట్టుకు హెడ్‌కోచ్ గౌతం గంభీర్.. అతడికి సహాయకంగా అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ నైపుణ్యాలు పెంపొందించేందుకు టి. దిలీప్ కుమార్.. బౌలింగ్ కోచ్‌గా మొర్నీ మోర్కెల్ సేవలందిస్తున్నారు. అయితే.. టీమిండియాకు కోచింగ్ సిబ్బందిలో ఇంతమంది అవసరం లేదని బీసీసీఐ భావిస్తోంది. దాంతో, ఒకరిద్దరిని తప్పించేందుకు సన్నాహకాలు చేస్తుంది. ఇదే విషయమై చర్చించేందుకు కోచ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సమావేశం కానున్నారు. ఈ మీటింగ్ అనంతరం సిబ్బంది కోతపై నిర్ణయం వెలువడనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

నవక్రీడ

## ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్.. కెప్టెన్సీపై బీసీసీఐ కీలక నిర్ణయం..! ఛాన్స్ అతనికేనట?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత జట్టు త్వరలో ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఆతిథ్య జట్టుతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్నది. ఈ సిరీస్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మనే సారథ్యం వహించనున్నట్లు సమాచారం. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా వైట్‌వాష్‌కు గురైంది. ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో ఘోర పరాజయం పాలైంది. ఆసిస్ పర్యటనలో ఐదు టెస్ట్‌కు రోహిత్ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. జూన్ 20 నుంచి ఆగస్టు 4 వరకు జరిగే ఐదు టెస్టుల సిరీస్‌కు కెప్టెన్సీ బాధ్యతలను హిట్‌మ్యాన్‌కు అప్పగించాలని బీసీసీఐ నిర్ణయించినట్లు సమాచారం. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ శర్మ ఫామ్ లేమితో ఇబ్బందిపడ్డాడు.ఆ తర్వాత రోహిత్ శర్మతో పాటు పలువురు సీనియర్ ప్లేయర్స్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. టెస్టుల నుంచి తప్పించాలని మాజీలతో పాటు పలువురు అభిమానులు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమిండియా ఇటీవల ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన విషయం తెలిసిందే.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**